జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 7 సంచిక 227 | హైదరాబాద్, అక్టోబరు 28 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## రైతుబంధు వద్దు... కరెంట్ కట్ ముద్దు అంటున్న
# కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో కలిపేయండి

### బిఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండటం వల్లే
### 60 ఏళ్లలో కనిపించని అభివృద్ధిని పదేళ్లలో చేయగలిగాం: కేసీఆర్



మహబూబాబాద్: బిఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండటం వల్లే 60 ఏళ్లలో కనిపించని అభివృద్ధిని పదేళ్లలో చేయగలిగామని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు.. ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు , మరోవైపు అభివృద్ధి పనులు సమతూకంగా ప్రజాశీర్వాదంతో చేస్తున్నామని చెప్పారు.. అన్ని వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలను అందిస్తున్న పార్టీ తమదని అన్నారు.. మహబూబాబాద్ లో శుక్రవారంనాడు జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు తప్ప, సంక్షేమం ఉండదని తెలంగాణ సీఎం కేసీఆర్ చెప్పారు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ రైతాంగానికి ఐదు గంటల కంటే ఎక్కువ సేపు విద్యుత్ ను సరఫరా చేయడం లేదన్నారు. కర్ణాటక రైతులు తెలంగాణకు వచ్చి ఆందోళనలు నిర్వహించిన విషయాన్ని కేసీఆర్ గుర్తు చేశారు.తెలంగాణ వచ్చింది కాబట్టే మహబూబాబాద్ జిల్లా అయిందన్నారు. మారుమూల ప్రాంతమైనా పట్టుబట్టి జిల్లాగా ఏర్పాటు చేసిన విషయాన్ని కేసీఆర్ చెప్పారు. సమైక్య రాష్ట్రంలో మన ఓట్లు తీసుకొని మన బాధలు పట్టించుకోలేదన్నారు. గిరిజన ప్రాంతంలో మెడికల్ కాలేజీని కూడ ఏర్పాటు చేసుకున్నామన్నారు. జిల్లాలోని తండాల్లో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి కలకలలాడుతుందన్నారు. రైతు బంధు అవసరం లేదని మాజీ పీసీసీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్నారన్నారు. రైతు బంధు ఉండాలా వద్దా అని ఆయన ప్రశ్నించారు. రైతు బంధు వద్దన్న వారికి బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలను కోరారు. తెలంగాణలో రైతాంగానికి వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. మోడీ స్వంత రాష్ట్రం గుజరాత్ లో కూడ వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా కావడం లేదన్నారు. ధరణిని ఎత్తివేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారన్నారు. ధరణిని ఎత్తివేస్తే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ధరణి పోర్టల్ తో భూకబ్జాలు తగ్గిపోయాయని కేసీఆర్ చెప్పారు. రైతుల భూమి మీద రైతుకు మాత్రమే అధికారం ఉండాలని ధరణిని తీసుకువచ్చినట్టుగా కేసీఆర్ తెలిపారు. ధరణి లేకపోతే రైతుబంధు, రైతు భీమా ఉండదన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని భట్టి విక్రమార్క చెబుతున్నారన్నారు. ధరణిని వద్దంటున్న కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో వేయాలని కేసీఆర్ కోరారు.

## బిజెపి అధికారంలోకి వస్తే
# బిసి వ్యక్తి కే ముఖ్యమంత్రి పదవి: అమిత్ షా



సూర్యాపేట: తెలంగాణాలో బిజెపి అధికారంలోకి వస్తే బిసి వర్గానికి చెందిన వ్యక్తినే ముఖ్యమంత్రి చేస్తామని బిజెపి అగ్రనేత , హెూమంత్రి అమిత్ షా ప్రకటించారు..ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సూర్యాపేటలో నిర్వహించిన భాజపా జన గర్జన సభలో అమిత్ షా పాల్గొని ప్రసంగిస్తూ, కాంగ్రెస్, బిఆర్ఎస్ లు బిసిలకు చేసిందేమి లేదంటూ విమర్శించారు.. కాంగ్రెస్ వల్ల దేశం సర్వం దోపిడికి గురైతే, బిఆర్ఎస్ వల్ల తెలంగాణ సర్వనాశనం అయిందని మండిపడ్డారు.. రెండు పార్టీలు అభివృద్ధికి నిరోధకలని పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీ రాహుల్ ను ప్రధానిని చేయాలని అలోచిస్తుంటే, కెటిఆర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రిని చేయాలని ఎత్తులు వేస్తున్నారని అమిత్ ఆరోపిచారు.. ఆ రెండు పార్టీలు కుటుంబ పార్టీలు కావడం వల్లే స్వంత కుటుంబ అభివృద్దే తప్ప ప్రజలకు ఎటువంటి అభివృద్ధి పనులు చేయరంటూ విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మాత్రమే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. "కేటీఆర్‌ను సీఎంను చేయాలని కేసీఆర్ ఆలోచిస్తుంటారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని సోనియాగాంధీ చూస్తుంటారు. కేసీఆర్, సోనియాకు వాళ్ల కుటుంబం మాత్రమే ముఖ్యం. వారసులను పదవుల్లో కూర్చోబెట్టడమే భారాస, కాంగ్రెస్ లక్ష్యం. భాజపా మాత్రమే పేదల సంక్షేమం గురించి ఆలోచిస్తుంది. భారాస.. పేదల వ్యతిరేక పార్టీ, దళితుల వ్యతిరేక పార్టీ. కేసీఆర్ మరోసారి గెలిస్తేనైనా దళితుడిని సీఎంగా చేస్తారా? దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్న హామీ ఏమైందో కేసీఆర్ చెప్పాలి. రూ. 50వేల కోట్లతో దళితుల అభివృద్ధి నిధి ఏమైందో చెప్పాలి. రూ. 10వేల కోట్లతో బీసీ సంక్షేమ కార్యక్రమాలు అన్నారు.. ఏం చేశారో చెప్పాలి. బీసీల సంక్షేమం కోసం ప్రధాని మోడీ రాజ్యాంగ బద్ధంగా బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు. సమ్మక్క-సారక్క పేరుతో ములుగు జిల్లాలో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేస్తాం. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నాం. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులు కాపాడేందుకు మోడీ ముందుకు వచ్చారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చేందుకు ట్రైబ్యునల్ ఏర్పాటు చేశారు" అని అమిత్ షా తెలిపారు.

## 45మంది అభ్యర్థులతో..
# తెలంగాణ కాంగ్రెస్ సెకండ్ లిస్ట్..

### పాలేరు నుండి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మునుగోడు నుండి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణలో జరగనున్న ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ 45 మంది అభ్యర్థులతో రెండో జాబితాను విడుదల చేసింది. 55 మందితో తొలి జాబితాను ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటి వరకు ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య 100కు చేరింది. ఇంకా మరో 19 నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఇందులో గద్దర్ కుమార్తె జీవీ వెన్నెలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ సీటు ఇచ్చింది. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి కి రెండో జాబితాలో అవకాశం ఇచ్చింది. బీజేపీలో ఉండి తిరిగి పార్టీలో చేరిన కె.రాజగోపాల్ రెడ్డికి మునుగోడు నుంచి చోటు కల్పించింది.

రెండో జాబితాలోని అభ్యర్థుల వివరాలను ఇక్కడ చూడండి
సిర్పూర్ – రావి శ్రీనివాస్



అసిఫాబాద్ (ఎస్టీ) – అజ్మీరా శ్యామ్
ఖానాపూర్ (ఎస్టీ) – వెద్మర బొజ్జు
ఆదిలాబాద్– కంది శ్రీనివాస్ రెడ్డి
బోథ్ (ఎస్టీ) – వెన్నెల అశోక్
ముథోల్ – బోస్లె నారాయణరావు పాటిల్ (మిగతా 2లో..)


## జాబిల్లిపై దుమ్ము లేపిన చంద్రయాన్..



బెంగుళూరు: భారత్ కీర్తి పతాకను అంతరిక్షంలో ఎగురవేసిన చంద్ర యాన్– 3 మిషన్‌కు చెందిన ల్యాండర్ విక్రమ్ జాబిల్లిపైన దిగుతున్న సమయంలో అక్కడి ఉపరితలంపైన ఉన్న దాదాపు 2.06 టన్నుల రాళ్ళు, ధూళిని చెల్లాచెదురు చేసిందని, దుమ్ము ఎగసిందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శుక్రవారం వెల్లడించింది. చంద్రయాన్–3 ఆగస్టు 23న జాబిల్లిపైకి చరిత్ర సృష్టిస్తూ దిగింది. జాబిల్లి ఉపరితలంపై దక్షిణ ధృవ ప్రాంతంలో శివశక్తి కేంద్రం వద్ద చంద్రయ్యాన్–3 కు చెందిన ల్యాండర్ విక్రమ్, రోవర్ ప్రజ్ఞాన్ దిగాయి.

(మిగతా 2లో..)

## టాటా ఐఫోన్లు వచ్చేస్తున్నాయి..
### ఇక్కడి నుంచే విదేశాలకు ఎగుమతులు




ఢిల్లీ: టాటా గ్రూప్ దేశీయంగా ఐఫోన్ల తయారు చేయనుంది. ఐఫోన్లు తయారు చేసే మొదటి ఇండియన్ కంపెనీగా టాటా గ్రూప్ నిలువనుంది. త్వరలోనే టాటా గ్రూప్ ఐఫోన్లను తయారు చేయనుంది. ఐఫోన్లను దేశీయ మార్కెట్‌తో పాటు, ఇక్కడి నుంచి ఎగుమతులు కూడా జరుగుతాయి. (మిగతా 2లో..)

## మరో టిఎంసి మంత్రిపై వేటు..
### పిడిఎస్ అక్రమాల కేసులో అటవీశాఖ మంత్రి అరెస్ట్



కోల్‌కతా : పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి)కి చెందిన మరో మంత్రిపై కేంద్రం వేటు వేసింది. ప్రజా పంపిణీ వ్యవస్థలో (పిడిఎస్) అక్రమాలకు పాల్పడ్డారనే అరోపణలతో అటవీశాఖ మంత్రి జ్యోతిప్రియా మల్లిక్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి ) అరెస్ట్ చేసింది. ఆయన పిడిఎస్ ఇన్‌చార్జ్‌గానూ వ్యవహరిస్తున్నారు. గురువారం నుండి సుమారు 20 గంటల పాటు ఆయనకు చెందిన ఎనిమిది ఫ్లాట్లలో ఈడి అధికారులు సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సాల్ట్‌లేక్‌లో ఉన్న ఆయన నివాసం నుండి శుక్రవారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకుంది. అనంతరం ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. (మిగతా 2లో..)

# కాంగ్రెస్ అంటే నయవంచన ..
### బీఆర్ఎస్ అంటే ఒక నమ్మకం : మంత్రి హరీశ్ రావు



సంగారెడ్డి : కాంగ్రెస్ పార్టీ అంటే నయవంచన.. బీఆర్ ఎస్ అంటే ఒక నమ్మకమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆందోల్ నియోజకవర్గంలో నిర్వహించిన అలాయ్ బలయ్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఆనాడు 2018లో అలయ్ బలయ్‌తో క్రాంతి ఎమ్మెల్యేగా గెలిచారు. అలాగే ఈసారి కూడా భారీ మెజార్టీతో గెలవబోతున్నారని స్పష్టం చేశారు. అనాడు తెంగాణ కోసం 11 రోజులు ఆమరణ దీక్ష చేసి కేసీఆర్ ఢిల్లీమెడలు వంచాడు.తెలంగాణను నిలబెట్టుకోవాలని కేసీఆర్ ప్రయత్నిస్తుంటే.. ప్రతిక్షాలు ఆగం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ దుష్ట పాలనకు ప్రత్యక్ష సాక్ష్యం పక్కనున్న కర్ణాటక పరిస్థితులే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ అంటే నే ఝూటాకోర్ పార్టీ. 2009 లో ఇచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని మండిపడ్డారు. కాంగ్రె సోళ్లను నమ్మితే మోసపోతాం. కేసీఆర్ పథకాలను కాంగ్రెస్ కాపీకొడుతుందన్నారు. మనది అద్భుతమైన మేనిఫెస్టో, ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.పనితనం తప్పా, పగ తనం తెలియని నాయకుడు కేసీఆర్. లేదంటే కాంగ్రెస్ వాళ్లు సగం మంది జైల్లో ఉండేవారన్నారు. గోరటి వెంకన్న పల్లెపల్లేనా పల్లేర్లు మొలిచే అని పాట రాశారు. నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన అనీ రాశారు. ఇలాంటి పాటలు నేడు అన్ని తిరగ రాయాల్సిన పరిస్థితులు వచ్చాయని, దీనికి బీఆర్ఎస్ పాలనే కారణమన్నారు. కండ్ల ముందు, ఇంటి ముందు కనబడ్డ అభివృద్ధి నమ్మాలి. అచ్చం గా లోకల్ బిడ్డ క్రాంతిని నిండు మనసుతో దీవించాలని విజ్ఞప్తి చేశారు.

# కశ్మీర్‌పై గాజా ఎఫెక్ట్.?



ఢిల్లీ: జమ్ముకశ్మీర్‌పై గాజా ఉద్రిక్తతల ప్రభావం పడుతుందా.? అంటే అవుననే చెప్పాలి ఎందుకంటే కశ్మీర్ లోయలో ప్రస్తుతం దాదాపు 130 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారని సమాచారం..దీంతో జమ్ముకశ్మీర్ సెక్యూరిటీ మాట ఏంటి.? ఇప్పుడు ఈ ప్రశ్నకు సమాధానంగానే శ్రీనగర్‌లో జమ్ముకశ్మీర్ భద్రతపై అత్యవసర సమావేశం జరిగింది.. గాజా స్ట్రిప్‌లో సంక్షోభ ప్రభావం జమ్మూ కాశ్మీర్‌లో నిరసనలకు దారితీసే ముప్పును మరింతగా పెంచుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా శ్రీనగర్‌లోని 15 కార్ప్స్ ప్రధాన కార్యాలయంలో జమ్మూ కాశ్మీర్ ఉన్నతాధికారులు, భద్రతా సంస్థల సమావేశం జరిగింది. ఈ ఏడాది జమ్ముకశ్మీర్‌లో హతమైన 46 మంది ఉగ్రవాదుల్లో 37 మంది పాకిస్తానీలేనని అధికారిక సమాచారం..జమ్మూకశ్మీర్‌లోని 33 ఏళ్ల ఉగ్రవాద చరిత్రలో స్థానిక ఉగ్రవాదుల కంటే విదేశీ ఉగ్రవాదుల సంఖ్య నాలుగు రెట్లు ఎక్కువ కావడం ఇదే తొలిసారని అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో విదేశీ ఉగ్రవాదుల పాత్రపై కీలకంగా చర్చించారు.. మరోవైపు ఇజ్రాయెల్– పాలస్తీనా మధ్య ఆరంభమైన యుద్ధం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో పాలస్తీనా గజగజ వణికిపోతోంది..వరుసగా 17వ రోజు దాడులు కొనసాగడంతో, రెండు వైపులా మరణించిన వారి సంఖ్య 7వేలు దాటింది. ఈ యుద్ధం కారణంగా దాదాపు పదివేల మందికి పైగా గాయపడ్డారు..గాజా నగరం శవాలదిబ్బగా మారిపోతోంది..గాజాలోని లక్షల మంది జనం అల్లాడిపోతున్నారు.

## 45మంది అభ్యర్థులతో.. తెలంగాణ కాంగ్రెస్ సెకండ్ లిస్ట్..

(మొదటి పేజీ తరువాయి)

ఎల్లారెడ్డి - కె.మదన్ మోహన్ రావు
నిజామాబాద్ రూరల్ - డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి
కోరుట్ల - జువ్వాది నర్సింగరావు
చొప్పదండి (ఎస్సీ) - మేడిపల్లి సత్యం
హుజురాబాద్ - వడితెల ప్రణవ్
హుస్నాబాద్ - పొన్నం ప్రభాకర్
సిద్ధిపేట: పూజల హరికృష్ణ
నర్సాపూర్ - ఆవుల రాజిరెడ్డి
దుబ్బాక - చెరుకు శ్రీనివాస్‌రెడ్డి
కూకట్‌పల్లి - బండి రమేష్
ఇబ్రహీంపట్నం - మల్‌రెడ్డి రంగారెడ్డి
ఎల్బీనగర్ - మధు యాష్కి గౌడ్
మహేశ్వరం - కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి
రాజేంద్రనగర్ - కస్తూరి నరేందర్
శేరిలింగంపల్లి - వి.జగదీశ్వర్ గౌడ్
తాండూర్ - బయ్యని మనోహర్‌రెడ్డి
అంబర్‌పేట్ - రోహిన్ రెడ్డి
ఖైరతాబాద్ - పి.విజయారెడ్డి
జూబ్లీహిల్స్ - మహ్మద్ అజహరుద్దీన్
సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ) - డాక్టర్ జీవీ వెన్నెల
నారాయణపేట్ - డా. పర్ణిక చిట్టెం రెడ్డి
మహబూబ్‌నగర్ - యెన్నం శ్రీనివాస్ రెడ్డి
జడ్చర్ల - జె. అనిరుధ్ రెడ్డి
దేవరకద్ర - గావినోళ్ల మధుసూధన్ రెడ్డి
మక్తల్- వాకిటి శ్రీహరి
వనపర్తి- డా. జిల్లెల చిన్నారెడ్డి
దేవరకొండ (ఎస్టీ)- నేనావత్ బాలూ నాయక్
మునుగోడు - కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
భువనగిరి - కుంభం అనిల్ కుమార్ రెడ్డి
జనగామ- కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి
పాలకుర్తి - యశస్విని
మహబూబాబాద్ (ఎస్టీ)- డా. మురళీ నాయక్
పరకాల - రేవూరి ప్రకాశ్ రెడ్డి
వరంగల్ పశ్చిమ - నాయిని రాజేందర్ రెడ్డి
వరంగల్ తూర్పు - కొండా సురేఖ
వర్ధన్నపేట (ఎస్సీ)- కేఆర్ నాగరాజు
పినపాక (ఎస్టీ)- పాయం వెంకటేశ్వర్లు
ఖమ్మం - తుమ్మల నాగేశ్వరరావు
పాలేరు - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## పదవులకోసం కాదు కార్యకర్తలను కాపాడుకోవడానికి పార్టీ మారాను

**బిజెపి స్వాగత కార్యక్రమంలో కే ఎస్ రత్నం**
**ఘనంగా స్వాగతం పలికిన బిజెపి కట్టర్ క్యాడర్**





చేవెళ్ల అక్టోబర్ 27 (ప్రజాపాలన): పదవుల కోసం కాదు కార్యకర్తలను కాపాడుకోవడానికి పార్టీలు మారవలసి వస్తుందని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్రత్నం బిజెపిలో చేరారు. అనంతరంచేవెళ్ల మండల కేంద్రంలోని వికారాబాద్ రోడ్లోని కేజీఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన బిజెపి స్వాగత కార్యక్రమంలో, బిజెపి అభ్యర్థి రత్నం పాల్గొన్నారు. 2009 నుంచి టిడిపి హయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా 2014 వరకు సేవలందిస్తూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసంఎన్నో ఉద్యమాలు చేశానని,అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎమ్మెల్యేగా, చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు నిన్ను సేవలంది అందించాలని అన్నారు. నా వ్యక్తిగత అవసరాల కోసం, రాజకీయం రాజకీయంలోకి రాలేదని ప్రజలకు సేవ చేయడానికి, నన్ను నమ్ముకున్న వారికోసం, వారి పైన జరుగుతున్న దాడుల నుంచి కాపాడుకోవడం కోసం పార్టీలు మారుతున్నానని, పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇస్తానని అన్నా,గాని, పదవి కోసం వవెళ్లలేదన్నారు. నన్ను నమ్ముకున్న కార్యకర్తలపై, అనేక అక్రమ కేసులు పెట్టి, దాడులకు పాల్పడుతున్నారని, వాటి నుండి పదవి నా కార్యకర్తల కోసం, వారిని కాపాడుకోవడం కోసం బిజెపి పార్టీలో చేరానని అన్నారు. చేవెళ్ల గడ్డపై కుటుంబ పాలన సాగుతోందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ రిజర్వ్డ్ అయిన చేవెళ్ల నియోజకవర్గం లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎంపీపీ, ఒకే కుటుంబానికి చెందిన వారు పదవుల అనుభవిస్తున్నారని, మండిపడ్డారు. దళిత బంధు ఒక చేత్తో ఇచ్చి మరొక చేత్తో లాగేసుకుంటున్నారని, చేవెళ్ల నియోజకవర్గం లోని పేద ప్రజల భూములకు రక్షణ లేకుండా పోతుందని, ఎమ్మెల్యే కాల యాదయ్య అన్నదండలతో అక్రమాలకు పాల్పడుతున్నారనిఅన్నారు. కార్యకర్తల పైన అక్రమంగా కేసులు పెట్టి, దాడులకు పాల్పడిన ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఓడిస్తానని, యాదయ్య ఓటమి నా గెలుపు అని, అన్నారు. భారతీయ జనతా పార్టీ, అన్ని మతాలకతీతంగా పనిచేస్తుందని, దేశంలో 85% ప్రజలు బిజెపి వైపు ఉన్నారని, ప్రధాని మోడీ హాయంలో ప్రపంచంలో స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత మోడీకి దక్కుతుందని అన్నారు. ప్రధాని మోడీ హాయంలో దేశం సురక్షితంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి బార్ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజవర్గ బిజెపి నాయకులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం




చేవెళ్ల అక్టోబర్ 27(ప్రజాపాలన): రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే టిఆర్ఎస్ గెలిపించాలని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు చేవెళ్ల మండలం ఊరెళ్ళ,ఊరెళ్ళ అనుబంధ గ్రామం మొండివాగు, దేవుని ఎర్రవల్లి,గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార అనంతరం గ్రామాలలో వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో గ్రామలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు పల్లె ప్రకృతి వనలు, వైకుంఠధామాలు ఇంటింటికి నల్ల ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం.రైతులకు రైతు బీమా రైతు బంధు దళిత బంధు అనారోగ్యంతో ఉన్నవారికి సీఎం సహాయనిది చెక్కులు పంపకం ఇతరాత్ర అభివృద్ధి పనులను గ్రామస్తులకు వివరించారు. చేవెళ్ల నుంచి ఊరెళ్ళ తంగెడపల్లి రోడ్డుకు ఇదివరకే నిధులు మంజూరు చేశామన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా పనులు ఆగిపోయాయన్నారు. అనుబంధ గ్రామం మొండివాగులో ఇదివరకు చేసిన అభివృద్ధిని వివరాల్లో భాగంగా ఈద్గా, మైనారిటీ కమ్యూనిటీ భవనం డ్రైనేజీ నిర్మాణం రైతు భీమా అభివృద్ధి కార్యమాలు చేశామన్నారు.ఎర్రవల్లి గ్రామంలో ప్రధాన కూడలిలో గ్రామంలో 2.5కోట్లతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామస్తులకు వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు అకాల మరణం చెందిన రైతులకు రైతు బీమా ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు కంపౌండ్ వాల్ అంగన్వాడి భవనం స్మశాన వాటిక రైతు వేదిక అభివృద్ధి చేశామన్నారు. మీ బిడ్డగా రెండుసార్లు గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీరదన్నారు. అభివృద్ధి సంక్షేమానికి బాటలు వేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను మరోసారి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుబంధు ఆపాలంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి కాంగ్రెస్ పార్టీ తన నిజ స్వరూపాన్ని బయట పెట్టుకుందని, కాంగ్రెస్ పార్టీలో రైతులకు కష్టాలు కన్నీళ్లే ఇలాంటి రైతు వ్యతిరేక ప్రభుత్వాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని సంక్షేమనికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మల్గారి రమణారెడ్డి, మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, ఏఎంసీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, ఊరెళ్ల సర్పంచ్ జాంగిర్, దేవుని ఎర్రవల్లి సర్పంచ్ సామా మాణిక్య రెడ్డి, రంగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, వెంకటేశం గుప్తా, లావణ్య శంకర్, యాలల రాజు, నర్సింలు, కేసారం శ్రీనివాస్, షేరి దర్శన్, జంగారెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, ఏఎంసీ డైరెక్టర్లు వెంకటేష్ మహేష్, తోట చంద్రశేఖర్, కవాడి తిరుపతిరెడ్డి, జూకన్న గారి జైపాల్ రెడ్డి, నాగార్జున రెడ్డి, ఎంపీటీసీ రవీందర్, చందు, రాములు, దండు సత్యం, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, బ్యాగరీ నర్సింలు, శేరి రాజు, కుంచం కుమార్ గుప్తా, మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రవీందర్, నరేందర్ రెడ్డి, రాఘవేందర్, గడ్డమీద శేఖర్, శ్రీనివాస్ రెడ్డి,శ్రీను,రవి, కర్ణకర్, శ్యామలయ్య, జంగయ్య గౌడ్, రాములు,విఠల్ రెడ్డి, శ్రీశైలం, మాణిక్యం,వెంకటేష్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికలను పకడ్బంధీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 27, ప్రజాపాలన :శాసనసభ నియోజకవర్గ ఎన్నికలు 2023లో భాగంగా ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సింగరేణి అతిథి గృహంలో అదనపు డి.జి.పి. సంజయ్కుమార్ జైన్ తో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ (మంచిర్యాల, కొముురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్) జిల్లా కలెక్టర్లు, సి.పి., అదనపు కలెక్టర్లు, ఎస్.పి.లు, డి.సి.పి.లు, ఎ.సి.పి.లు, ఎన్నికల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. అంతకు ముందు సింగరేణి అతిథి గృహం వద్ద గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో స్వీప్ యాక్టివిటీస్ లో భాగంగా ప్రజలను చైతన్య పరిచేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే నినాదంతో కొనసాగుతున్న కళాజాత కార్యక్రమంలో పాల్గొని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, రామగుండం కమిషనర్ అఫ్ పోలీస్ మా రాజేశ్వరీ, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్తో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు.

**పోలింగ్ శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలి.**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ వరకు 18 సం॥ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు వివరాలు నమోదు చేసుకునే విధంగా విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఓటరు నమోదు, పోలింగ్ శాతాన్ని పెంచే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల, కొముురంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వారిగా ఎన్నికల నిర్వహణపై అమలు జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, జిల్లాలలో చేపడుతున్న ఎన్నికల అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాలలో నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షర్మిలకు బైనాక్యులర్!



న్యూఢిల్లీ, అక్టోబరు 27, : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్న వైయస్సార్ తెలంగాణ పార్టీ కి కేంద్ర ఎన్నికల సంఘం ఉమ్మడి గుర్తును కేటాయించింది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఆ పార్టీకి బైనాక్యులర్ గుర్తును కేటాయిస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలుగా తమకు ఉమ్మడి గుర్తు కేటాయించాలని వైయస్సార్టీపీ ఈసీని ఇటీవల కోరింది. ఈ క్రమంలో రిజిస్టర్డ్ పార్టీగా ఉన్న వైయస్సార్ తెలంగాణ పార్టీ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న కేంద్ర ఎన్నికల సంఘం పేరా 10బీ కింద అనుమతిస్తూ ఈ పార్టీకి ఉమ్మడి గుర్తును కేటాయించింది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో వైయస్సార్టీపీ అభ్యర్థులకు బైనాక్యులర్ గుర్తును ఉమ్మడిగా కేటాయించింది. 50 మంది సొంత బందీల్ని చంపుకున్న ఇజ్రాయెల్ ? హమాస్ సంచలన ప్రకటన..! నిర్దిష్ట నిబంధనలకు లోబడి ఆ పార్టీ అభ్యర్థులకు బైనాక్యులర్ గుర్తును కేటాయించాలని ఎన్నికల సంఘం.. రిటర్నింగ్ అధికారులను ఆదేశించింది. అయితే, ఆ పార్టీ అభ్యర్థులు పోటీలో లేని నియోజకవర్గాల్లో మాత్రం ఇతర అభ్యర్థులు ఎంచుకునేలా ఫ్రీ సింబల్స్ జాబితాలో బైనాక్యులర్ గుర్తు అందుబాటులో ఉంటుందని ఈసీ స్పష్టం చేసింది. ఒకవేళ పార్టీ కనీసం 5 శాతం స్థానాల్లో అభ్యర్థులను నిలపకపోతే మాత్రం ఉమ్మడి గుర్తు అందుబాటులో ఉండదని ఈసీ పేర్కొంది. రాష్ట్రానికి సంబంధించి మరి కొన్ని రిజిస్టర్డ్ పార్టీలకు కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఉమ్మడి గుర్తు కేటాయించింది. ఆజాద్ పార్టీకి సీసీటీవీ కెమెరా గుర్తును, విద్యార్థుల రాజకీయ పార్టీకి బ్యాట్ గుర్తు, జన శంఖారావం పార్టీకి లేడీస్ ఫింగర్ గుర్తును కేటాయించింది. కాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళ్లాలని మొదట నిర్ణయించినప్పటికీ.. ఆ తర్వాత ఆ పార్టీ సానుకూలంగా స్పందించలేదని వైఎస్ షర్మిల తెలిపిన విషయం తెలిసిందే. ఓట్లు చీలకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళ్లాలని అనుకున్నామని కానీ.. ఇప్పుడు మాత్రం ఒంటరిగానే వైయస్సార్టీపీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని షర్మిల స్పష్టం చేశారు. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లోనూ పోటీ చేస్తామని తెలిపారు.

## మరో టిఎంసి మంత్రిపై వేటు..

(మొదటి పేజీ తరువాయి)

"కుట్రలో నేను బాధితుడిని" అని అరెస్ట్ సమయంలో జ్యోతిప్రియా మల్లిక్ మీడియాతో పేర్కొన్నారు. తన అరెస్ట్‌లో ప్రతిపక్ష బిజెపి నేత సువేందు అధికారి పాత్ర ఉందని అన్నారు. ఈ కేసు 2020-21 నాటిది. ఈ కేసుకు సంబంధించి రాష్ట్రంలోని పలు పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. రాష్ట్ర పోలీసుల విచారణ అనంతరం ఈడి ఈకేసును చేపట్టింది. ఇదే కేసుకు సంబంధించి జ్యోతిప్రియా మల్లిక్ సన్నిహితుడు, వ్యాపారవేత్త బాకీబుర్ రెహ్మాన్‌ను ఈడి గతవారం అరెస్ట్ చేసింది. ఆయన పేరిట సుమారు రూ. 100 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు ఈడి పేర్కొంది. ఈడి అదుపులోకి తీసుకున్న వారిలో జ్యోతిప్రియా మల్లిక్ రెండో సిట్టింగ్ మంత్రి కావడం గమనార్హం. గతేడాది ఉపాధ్యాయుల నియామక కుంభకోణంలో విద్యాశాఖ మంత్రి పార్థ చటర్జీని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అధికార పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో పాటు విద్యాశాఖ అధికారులు అరెస్టయ్యారు. మంత్రి నివాసంపై ఈడి దాడులపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. ఆయన అస్వస్థతతో ఉన్నారని, దాడుల సమయంలో అయనకు ఏమైనా జరిగితే తాను ఇడి, బిజెపిలపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తానని అన్నారు.

## మరో ఇద్దరూ అధికారులు బలి.. కరీంనగర్ సిపి, కలెక్టర్ బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: మరో ఇద్దరు తెలుగు అధికారులు రాజకీయాలకు బలయ్యారు. కరీంనగర్ కలెక్టర్ గోపి, పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపి నాయకుల ఫిర్యాదు మేరకు బదిలీ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే పలువురు సిపి, ఎస్పీలు, కలెక్టర్లను బదిలీ చేయగా తాజాగా మరో ఐఏఎస్, ఐపీఎస్ లపై బదిలీ వేటు వేశారు. తక్షణమే విధులనుండి రిలీవై ఇతరులకు బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వు లో పేర్కొన్నారు.

## జాబిల్లిపై దుమ్ము లేపిన చంద్రయాన్..

(మొదటి పేజీ తరువాయి)

విక్రమ్ దిగుతున్న సమయంలో జాబిల్లి ఉపరితలంపైన ఉన్న ధూళి, రాళ్ళు, ఇతర పదార్థాలు పైకి లేచి కనువిందు చేసే ఒక ఆవృతం (ఎజెక్టా హాలో) ఏర్పడింది.ఇస్రోలో భాగమైన నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ(ఎన్ఆర్ఎస్సీ)కి చెందిన శాస్త్రవేత్తలు ఈ అద్భుతమైన ప్రక్రియను రికార్డు చేసి అధ్యయనం చేశారు. వారి అధ్యయనం ప్రకారం విక్రమ్ ల్యాండింగ్ సమయంలో జాబిల్లి ఉపరితలంపైన దాదాపు 2.06 టన్నుల పదార్థం ఎగసి శివశక్తి కేంద్రం చుట్టుపక్కల 108.4 చదరపు మీటర్ల మేర చెల్లాచెదురుగా పడింది.ఎజెక్టా హాలో ప్రక్రియకు సంబంధించిన పూర్తి అధ్యయనం ఇండియన్ రిమోట్ సెన్సింగ్ సొసైటీ జర్నల్‌లో ప్రచురితమైంది. ఎగసిన దుమ్మూ ధూళి సద్దుమణిగిన తర్వాతనే ప్రజ్ఞాన్ రోవర్‌ను జాబిల్లి ఉపరితలంపైకి దిగనిచ్చారు ఇస్రో శాస్త్రవేత్తలు.

## టాటా ఐఫోన్లు వచ్చేస్తున్నాయి..

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయాన్ని కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఎక్స్ వేదికగా శుక్రవారం నాడు అధికారికంగా ప్రకటించారు.తైవాన్ సంస్థ విస్ట్రాన్‌కు చెందిన కర్నాటక ప్లాంట్‌ను టాటా గ్రూప్ కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ గ్రూప్‌ను కొనుగోలు చేసినందుకు, ఐఫోన్ల తయారీని చేపట్టినందుకు ఆయన టాటా గ్రూప్‌కు అభినందనలు తెలిపారు. విస్ట్రన్ గ్రూప్ దేశానికి అందించన సేవలను కూడా మంత్రి అభినందించారు.

## మరో ఇద్దరూ అధికారులు బలి.. కరీంనగర్ సిపి, కలెక్టర్ బదిలీ

మరో ఇద్దరు తెలుగు అధికారులు రాజకీయాలకు బలయ్యారు. కరీంనగర్ కలెక్టర్ గోపి, పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపి నాయకుల ఫిర్యాదు మేరకు బదిలీ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే పలువురు సిపి, ఎస్పీలు, కలెక్టర్లను బదిలీ చేయగా తాజాగా మరో ఐఏఎస్, ఐపీఎస్ లపై బదిలీ వేటు వేశారు. తక్షణమే విధులనుండి రిలీవై ఇతరులకు బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వు లో పేర్కొన్నారు.

## రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు పాటించాలి

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి**

సత్తుపల్లి. అక్టోబర్.27 ప్రజాపాలన ప్రతినిధి: వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు తప్పకుండా



పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కల్లూరు ఆర్డిఓ అశోక చక్రవర్తి అన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పక్షాలతో ఏర్పాటుచేసిన సమావేశంలో అశోక చక్రవర్తి మాట్లాడుతూ అక్టోబర్ 30 వ తారీకు వరకు కొత్త ఓట్ల కోసం అప్లై చేసుకోవచ్చున్నారు. రాజకీయ పార్టీ నాయకులు పోటీ చేయనున్న అభ్యర్థులు నిర్వహించుకునే సభలు, ప్రచారం చేసుకునేందుకు ఉపయోగించే వాహనాలకు తప్పనిసరిగా 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలన్నారు. ఓటరు స్లిప్పులను ఓటర్లకు వీలున్నంత త్వరగా నామినేషన్ల ఆఖరి రోజు నుంచి అందజేయనున్నట్లు తెలిపారు. తమ ఓటు ఎక్కడ ఉందో అనే సందిగ్ధం లో ఉన్న ఓటర్లకు వారి ఓటు ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు పలుచోట్ల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యోగేశ్వరరావు,సీఐ మోహన్ బాబు,మున్సిపల్ కమిషనర్ సుజాత, నోడల్ అధికారి జయరాం, మాస్టర్ ట్రైనర్స్,ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, ఆర్ ఐ లు జానీ మియా. నరేష్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆల సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ లో చేరిక




దేవరకద్ర అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి:దేవరకద్ర మండలం నాగన్న పల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన విష్ణు, గణేష్, రాజు,నాగమ్మ,ఆంజనేయులు,రేణుక,రాములమ్మ,సాయికుమార్ తో పాటు పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నట్లు వారు అన్నారు, కారుగుర్తు పార్టీ వైపే మేమంతా ఉంటాం అంటూ బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు



ఖమ్మం అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి:నేలకొండపల్లి మండలం మంగాపురం తండా కు చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్ భూక్యా పద్మాగోపితో పాటు మరో 25 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎంపీటీసీ తేజావత్ అరుణా కోటేశ్వరరావు, భూక్యా సీత్యా, ధీరావత్ బాలాజీ, దీరావత్ చెన్నానాయక్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో పద్మాగోపితో పాటు భూక్యా నరేందర్, భూక్యా శంకర్, భూక్యా బాలాజీ, భూక్యా పాండు, భూక్యా శ్రీను, భూక్యా రోషయ్య, తేజావత్ వెంకటేశ్వర్లు, భూక్యా లాలు, నూనావత్ వెంకటేశ్వర్లు, భూక్యా నాగేశ్వరరావు, గుగులోతు వెంకట్రాం, భూక్యా వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## చంద్రబాబు పిటిషన్ పై ముగిసిన వాదనలు, ఈనెల 31 కి తీర్పు రిజర్వ్.



విజయవాడ అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి: స్కిల్ డెవలప్మెంట్ స్కాంకు సంబంధించి తనను అరెస్టు చేసిన సమయంలో ఉన్న సిఐడి అధికారుల కాల్ డేటాను ఇవ్వాలని కోరుతూ టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ పై శుక్రవారం విజయవాడలోని ఎసిబి కోర్టులో వాదోపవాదాలు ముగిశాయి.ఇరువురి తరపు న్యాయవాదుల వాదోపవాదాలను విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. కాల్ డేటా అంశంపై ఈనెల 31న తీర్పు ఇవ్వనున్నట్లు ఎసిబి కోర్టు తెలిపింది.

# నెక్ట్స్ ఎవరు...? బీజేపీలో చర్చోపచర్చలు

హైదరాబాద్, అక్టోబరు 27, :బీజేపీలో నద్దుమణిగిందని అనుకుంటున్న అసంతృప్తి మళ్లీ రాజుకుందా? అంటే.. తాజా పరిణామాలు అవుననే సమాధానమే ఇస్తున్నాయి ... అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే పార్టీ అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించి రెండో జాబితా విడుదలకు కసరత్తు చేస్తున్న సమయంలో.. కొందరు కీలక నేతలు బీజేపీని వీడేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది... బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు, ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పేశారు .. ఆయన బాటలోనే మరో ఇద్దరు ముగ్గురు ముఖ్య నేతలు పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారంట..కాంగ్రెస్ లో మునుగోడు ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. తదనంతర పరిణామాలతో సొంత లెక్కలు వేసుకుని కాంగ్రెస్ ను వీడి బీజేపీ కండువా కప్పుకున్నారు ... మునుగోడు బైపోల్స్ లో బీజేపీ అభ్యర్థిగా గెలుస్తానన్న ఆయన ధీమాకు బీఆర్ఎస్ చెక్ పెట్టింది .. దాంతో ఆయన మాజీ ఎమ్మెల్యేగా మిగిలిపోయారు ... బీజేపీలో చేరిక సందర్భంగా ఆయనకు భారీ కాంట్రాక్ట్ వర్కులు లభించాయన్న ప్రచారం జరిగింది .. దాంతో ఆయన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ కేండెట్ గానే బరిలోకి దిగుతారని భావించారు..

ఆ క్రమంలో ఆయన తనకు ఎల్బీ నగర్ టికెట్ తో పాటు, తన భార్య లక్ష్మికి మునుగోడు టికెట్ ఆశించారంట... అయితే బీజేపీ ప్రకటించిన తొలి జాబితాలో .. ఆయన భార్యది కాదు కదా అసలు చిన్న కోమటిరెడ్డి పేరే లేకుండా పోవడంతో ఆయన అసంతృప్తికి లోనయ్యారంట .. అదీకాక పార్టీలో ఈటల రాజేందర్ కు లభిస్తున్న ప్రాధాన్యత కూడా కోమటిరెడ్డితో పాటు కొందరు సీనియర్లు అప్పటికే అసహనంతో ఉన్నట్లు కనిపించారు ...

ఈ నేపథ్యంలో రాజగోపాల్ సహా కొందరు సీనియర్లు తీవ్ర అసంతృప్తితో రాష్ట్రంలో మోడీ పర్యటనకు కూడా దూరంగా ఉన్నారు ... దానికి తోడు రాష్ట్ర బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌కు మాత్రం హుజూరాబాద్, గజ్వేల్ లలో పోటీకి అధిష్టానం అవకాశం కల్పించింది ... ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ, ఆయనతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది ... రాజగోపాల్ కూడా సానుకూలంగా స్పందించి తిరిగి సొంత గూటికి చేరిపోయారు రాజగోపాల్‌రెడ్డితో పాటు మరి కొందరు కీలక నేతలు కూడా పార్టీని వీడనున్నట్లు తెగ ప్రచారం జరుగుతోంది ... వారిలో గతంలో రెండుసార్లు ఎంపీగా పనిచేసిన వివేక్ తో పాటు మాజీ ఎంపీలు కొండా విశ్వేశ్వరరెడ్డి, విజయశాంతిలు కూడా ఉన్నారంటున్నారు ... అలాగే మాజీ మంత్రి డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డిలు కూడా కోమటిరెడ్డి బాట పట్టే అవకాశం ఉన్నాట్లు ప్రచారం జరుగుతోంది ... వీరిలో వివేక్ ఆ ప్రచారాన్ని మీడియా ముఖంగా తిప్పికొడుతున్నారు ..వీరిలో కొందరు వచ్చే ఎన్నికల్లో లోక్ సభకు పోటీ చేయాలని భావిస్తుంటే... హస్తిన పెద్దలు మాత్రం అసెంబ్లీకి పోటీ చేయాలని ఆదేశిస్తున్నారంట.. లోక్ సభకు పోటీ చేసి గెలిచి... తిరిగి మోడీ కేంద్రపగ్గాలు చేపడితే మంత్రి అవ్వవచ్చేదనేది వారి ఆలోచనంట.. అయితే తమను అసెంబ్లీకి పరిమితం చేయాలని చూడటంపై వారికి మింగుడుపడటం లేదంట...

అదీకాక కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో మారుతున్న రాజకీయ నమీకరణలు... బీఆర్ఎస్ వట్ల కఠిన వైఖరి అనుసరించకపోవడం వల్ల .. బీజేపీ–బీఆర్ఎస్ ఒక్కటే... అన్న ప్రచారానికి ఊతమిచ్చినట్లు అవుతోందని వారు అభిప్రాయపడుతున్నారంట ... ఆ క్రమంలోనే ఇటీవల అసంతృప్తి నేతలంతా అధిష్ఠానంతో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధమై.. పార్టీ జాతీయ కార్యవర్గసభ్యురాలు విజయశాంతి నివాసంలో భేటీ కూడా నిర్వహించారు .. మరి చూడాలి ఎన్నికల టైంకి వీరిలో ఎందరు చిన్న కోమటిరెడ్డిని ఫాలో అవుతారో?....

## అటు ఈటల..ఇటు రేవంత్.. కేసీఆర్ టార్గెట్

హైదరాబాద్, అక్టోబరు 27, :అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తోంది. ఆ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం కూడా ఉందని పలు సర్వేలు అంచనా వేస్తున్నాయి. దీంతో సైలెంట్‌గా ఉన్న కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.ఆరు నూరైనా తెలంగాణలో కేసీఆర్‌ను గద్దె దించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ దూకుడు పెంచుతోంది. ఇన్నాళ్లు కుమ్ములాటలతో సతమతమైన పార్టీలో ఇప్పుడు ఐక్యత కనిపిస్తోంది. కేసీఆర్‌ను ఎదుర్కొనేందుకు నేతలంతా సమష్టిగా శ్రమిస్తున్నారు. అభ్యర్థులను కూడా ఆచితూచి ఎంపిక చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను దీటుగా ఎదుర్కొనే నేతలకు టికెట్లు ఇస్తున్నారు. ఈ క్రమంలో సీఎం కేసీఆర్‌ను కూడా ఓడించేందుకు ఎత్తుగడ వేస్తున్నారు. ఇప్పటికే బీజేపీ చేరికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గజ్వేల్‌లో కేసీఆర్‌పై పోటీ చేస్తానని ప్రకటించారు. గెలుపు కూడా తనదే అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాజాగా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో కేసీఆర్‌పై పోటీకి సై అంటున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తోంది. ఆ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం కూడా ఉందని పలు సర్వేలు అంచనా వేస్తున్నాయి. దీంతో సైలెంట్‌గా ఉన్న కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఎపుడైతే.. కర్ణాటకలో బీజేపీ గద్దె దిగి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. అంతేకాదు తెలంగాణలో బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను తొలిగించి కిషన్‌రెడ్డిని తొలిగించడం వంటి అంశాలు కాంగ్రెస్‌కు కలిసొచ్చాయి. మళ్లీ తమకు అధికారం వస్తుందని.. రావాలని ఆ పార్టీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్నాయి. నాయకులు కూడా అదే ఎనర్జీతో రంగంలోకి దిగుతున్నారు. అంతేకాదు తమ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ బీజేపీ ఒక్కటే అని ప్రచారం చేస్తున్నాయి.బీజేపీ సీఎం కేసీఆర్ పోటీ చేస్తోన్న గజ్వేల్ నుంచి అనూహ్యంగా ఈటల రాజేందర్‌ను రంగంలోకి దింపి బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటి కాదన్న సంకేతం ఇచ్చింది. గజ్వేల్‌లో సీఎంపై బీసీ కార్డు ప్రయోగించింది. మరోవైపు కేటీఆర్‌పై పోటీగా రాణిరుద్రమ నిలిపింది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సైతం రేవంత్‌రెడ్డిని కేసీఆర్‌పై పోటీకి దించాలనే యోచనలో ఉంది. గతంలో రేవంత్ సీఎంపై పోటీ చేస్తానని చెప్పినా.. చివరకు తన నియోజకవర్గం కోడంగల్ నుంచే బరిలో దిగుతున్నారు. ఇక ఈటల గజ్వేల్‌లో పోటీతో అక్కడ పోటీ రంజుగా మారింది. ఈ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ మరో సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. కామారెడ్డి నుంచి రేవంత్‌రెడ్డిని పోటీకి దింపాలనే ఆలోచనల్ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. సిద్దిపేటలో హరీశ్‌రావుపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి బరిలోకి దింపాలనే ఆలోచన కూడా ఉన్నట్లు సమాచారం. సిరిసిల్లలో కేటీఆర్‌పై ఉత్తమ కుమార్‌రెడ్డిని పోలీ చేయించే యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

## బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి, ఇవ్వకుంటే రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చాటుదాం

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 27 (ప్రజాపాలన, ప్రతినిధి) : బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకుంటే రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చాటుతామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీల ఆత్మీయ సమ్మేళనానికి అనుబంధంగా కుల సంఘాలతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని కుల సంఘాల నాయకుల అభిప్రాయాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎందరి చేతుల్లో అధికారం ఉన్న బీసీలు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. జిల్లాలో బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాల లాగే చూస్తున్నారే తప్ప, బీసీల క్షేమం కోసం, బీసీల అభివృద్ధి కోసం, ఏ ఒక్క నాయకుడు లేరన్నారు. కాబట్టి ఎన్నికల్లో బీసీలు మనకి జరుగుతున్న అన్యాయం పైన స్పందించి ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలన్నారు. జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘానికి స్థలం, బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని, బీసీ జనర స్థానంలో జడ్పిటిసి ఎంపీపీ ఎంపీడీసీ, సర్పంచ్, లకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, ఉపాధ్యక్షుడు పురుషోత్తం బాలేష్, కోట వెంకన్న ఆరే సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సురేష్ చారి, మండల అధ్యక్షుడు రాధాకృష్ణ చారి, కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు కస్తూరి రమేష్ చారి, జిల్లా కార్యదర్శి మిట్ట తిరుపతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్, బిసి సంఘం జిల్లా మండల నాయకులు, పాల్గొన్నారు.

## సింధియా కు చుక్కలు

భోపాల్, అక్టోబరు 27, :మధ్యప్రదేశ్ లో 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సింధియా రాజకుటుంబానికి పట్టున్న గ్వాలియర్–చంబల్ ప్రాంతంలోని 34సీట్లలో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 26 సీట్లు గెల్చుకుంది. అప్పుడు సింధియా కుటుంబ వారసుడు జ్యోతిరాదిత్య సింధియా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. సింధియాకు ఆ ప్రాంతంలో ఉన్న పట్టు అలాంటిది. కానీ ఆ తర్వాత ఆయన సీఎం పదవి ఇవ్వలేదనే కోపంతో కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలోకి వెళ్లిపోయారు. 22 మంది ఎమ్మెల్యేల్ని తనతో పాటు బీజేపీలోకి తీసుకెళ్లారు. అలా అని సీఎం అయ్యారా అంటే అదీ లేదు. కేవలం కేంద్ర మంత్రి మాత్రమే కాగలిగారు. ఇప్పుడు మరోసారి అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ లోపు ఒకప్పుడు తాను కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి తెచ్చిన ఎమ్మెల్యేలు తిరిగి ఆ పార్టీలోకి వెళ్లిపోతున్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటోంది. మరోసారి బీజేపీకి ఓటు వేసే విషయంలో రాష్ట్రంలో ప్రజలే కాదు తనకు పట్టున్న గ్వాలియర్–చంబల్ ప్రాంతంలో జనం కూడా ఆసక్తి చూపడం లేదు. దీంతో ఈ రాజకుమారుడికి ఈసారి తన సొంత గడ్డ గ్వాలియర్ ప్రాంతంలో అగ్నిపరీక్ష ఎదురవుతోంది. గజ్వేల్ నుంచి పోటీ అందుకే: కేసీఆర్‌పై ఈటల రాజేందర్ సంచలన విమర్శలు ఈసారి మధ్యప్రదేశ్‌లో హోరాహోరీగా ఎన్నికలు సాగుతున్నాయి. ఇందులో సింధియా 12 మంది తన సన్నిహితులకు బీజేపీ టికెట్లు కూడా ఇప్పించుకున్నారు. కానీ ఆయన మాత్రం పోటీ చేయడం లేదు. గతంలో కాంగ్రెస్ లో ఉన్నప్పుడు ఇక్కడి గుణ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయిన సింధియా ఈసారి బీజేపీ నుంచి పోటీ చేస్తే గెలిచే అవకాశం ఉంది. కానీ ఆయన అందుకు సిద్ధంగా లేరు. అలాగే కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఆ పార్టీకి వెన్నుపోటు పొడిచి వెళ్లిపోయారనే ఆగ్రహం స్థానికుల్లో ఉంది. కాంగ్రెస్ పార్టీ కూడా ఈసారి గ్వాలియర్ బెల్ట్ లో సింధియాకు ఓటర్లు గుణపాఠం చెప్పడం ఖాయమనే అంచనాలో ఉంది. గ్వాలియర్‌లో సింధియా పట్ల విధేయత మాత్రం కనిపిస్తోంది. కానీ స్థానికంగా బీజేపీలో మాత్రం లుకలుకలు అలాగే ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా బీజేపీలో ఉన్న ఇక్కడి క్యాడర్, నేతలు సింధియా కాంగ్రెస్ నుంచి వచ్చి తమ పార్టీలో చేరాక తమను పట్టించుకోవడం లేదనే ఆగ్రహంతో ఉంది. ఇది కూడా ఈసారి ఎన్నికల్లో సింధియా వర్గానికి మైనస్ కాబోతోంది. ఈ గొడవే బీజేపీకి సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో సొంత ప్రాంతంలో సింధియా పట్టు కాపాడుకోకపోతే అతని భవిష్యత్తుకు ఇబ్బందులు తప్పేలా లేవు.

## ముక్కోణపు పోటీలో గెలుపు ఎవరిది

ఇంపాల్, అక్టోబరు 27, :ఈశాన్య రాష్ట్రమైన మిజోరం అసెంబ్లీకి వచ్చే నెల 7న అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో ముక్కోణపు పోటీ తప్పేలా లేదు. ఈ ఏడాది పొరుగున్న ఉన్న మరో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో చోటు చేసుకున్న వరుస ఘటనల ప్రభావం మిజోరంపై కనిపిస్తోంది. ముఖ్యంగా క్రైస్తవుల్లో బీజేపీపై ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. మణిపూర్ లో హిందువులైన మెయిటీలను వెనకేసుకొచ్చి క్రైస్తవ కుకీలపై దాడులకు కారణమయ్యారనే అపప్రదను బీజేపీ మూటగట్టుకుంది.మిజోరంలోని 8 జిల్లాల్లోనూ క్రైస్తవులే మెజారిటీ జనాభాగా ఉన్నారు. ఈ నేపథ్యంలో క్రైస్తవుల ఓట్లు లేకుండా ఇక్కడ ఏ పార్టీ గెలిచే అవకాశం లేదు. అలాంటి పరిస్థితుల్లో బీజేపీ మద్దతుతో సీఎంగా ఉన్న ఎంఎన్ఎఫ్ నేత జోరామ్ తంగాకు ఈసారి పరిస్థితులు ఏమాత్రం అనుకూలంగా కనిపించడం లేదు. ముఖ్యంగా మణిపూర్ ఘటనల తర్వాత బీజేపీకి దూరంగా జరుగుతూ, కుకీలకు మద్దతుగా తమ ఎంపీలతో పార్లమెంటులో సైతం ఓటు వేయించిన ఆయన.. మరోసారి తమను ఆదరించాలని కోరుతున్నారు.కానీ మిజోరం చరిత్ర చూసుకుంటే 1989 నుంచి ఇప్పటివరకూ అధికారం కాంగ్రెస్, ఎంఎన్ఎఫ్ మధ్య చేతులు మారుతూ వస్తోంది. దీంతో ఈసారి ఎలాగైనా అధికారం దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మణిపూర్ ఘటనల్ని రాహుల్ గాంధీ పార్లమెంటులో హైలెట్ చేయడం, అవిశ్వాస తీర్మానం పెట్టించడం, అలాగే తాజాగా మణిపూర్ కంటే ఇజ్రాయెల్ ముఖ్యమైపోయిందంటూ కేంద్రంపై విమర్శలు చేయడం ఇందులో భాగమే.నెలలో ఎన్నికలు జరగబోతున్న ఐదు రాష్ట్రాల్లో మిగతా నాలుగు రాష్ట్రాల్లో పరిస్థితులు తమకు అనుకూలంగా కనిపిస్తున్న నేపథ్యంలో మిజోరంను కూడా ఆ జాబితాలో చేర్చాలని రాహులు పట్టుదలగా ఉన్నారు. అందుకే తాజాగా రెండు రోజుల పాటు రాష్ట్రంలో పూర్తిస్థాయిలో పర్యటించారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శనివారం 28,అక్టోబరు 2023**

# మహిళల శ్రమకు కొలమానం ఏదీ ?

'జాతీయ సమయ వినియోగ సర్వే' ప్రకారం 81.2 శాతం మహిళలు ఎటువంటి చెల్లింపు లేని ఇంటి చాకిరిలో నిమగమై ఉన్నారు. అదే పురుషుల విషయానికి వచ్చేసరికి 26.1 శాతం మాత్రమే అటువంటి పనిలో వున్నారు. పురుషులు వారానికి సగటున 42 గంటల పాటు సాంప్రదాయకంగా ఆర్థిక కార్యకలాపంగా పరిగణించే ఉత్పత్తి పనుల్లో పాల్గొంటారు. స్త్రీలు 19 గంటలు పాల్గొంటున్నారు. అయినప్పటికీ మహిళలు... గృహ నిర్వహణ, పిల్లలు-వృద్ధుల సంరక్షణ, కుటుంబంలో జబ్బు పడిన వారి కోసం 34.6 గంటలు వెచ్చిస్తారు. పురుషులు ఈ విధమైన పనులకు వెచ్చించేది 3.6 గంటలు. అంటే స్త్రీలు పురుషుల కంటే 10 రెట్లు ఎక్కువగా కుటుంబ నిర్వహణ పనులలో వుంటారన్నమాట.నేడు భారతదేశంలో మహిళా కార్మిక భాగస్వామ్య రేటు...ప్రభుత్వ గణాంకాల ప్రకారం 32.8 శాతం వుండగా, ప్రపంచ బ్యాంకు ప్రకారం 24 శాతం వుంది. అదే చైనాలో 61 శాతం, బంగ్లాదేశ్‌లో 38 శాతం, నేపాల్‌లో 29 శాతం, పాకిస్తాన్‌లో 25 శాతం వుంది. మహిళా సాధికారతను కల్పించేందుకు శ్రమలో స్త్రీల వాటా పెంచాలని భారత్ భావించినట్లయితే...మహిళల పనికి సంబంధించిన అపోహలు తొలగిపోవాలి. స్త్రీల పనిని సముచితంగా లెక్కించాలి. వారు శ్రమ చేయడానికి మద్దతు ఇవ్వాలి.తల్లిదండ్రులు ఇంటి బయట పని చేస్తున్నప్పుడు వారి బిడ్డల ఆలనాపాలనా చూసుకోవడానికి ఎవరో ఒకరు ఉండాలనేది విశ్వవ్యాప్తంగా అంగీకరించిన సత్యం. భారతదేశంలోని కుటుంబ నిర్మాణాలు చారిత్రాత్మకంగా తరచూ ఈ అవసరాన్ని పూరించాయి. తండ్రులు ఇంటి వెలుపల పని చేస్తారు. పిల్లలు, పెద్దల సంరక్షణ పనులను తల్లులు చేస్తారు. అయితే, ఈ విధమైన కుటుంబ నిర్మాణం...పెరుగుతున్న భారత దేశ ఆశయాలకు అనుకూలంగా లేదు. దేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే, మహిళల భాగస్వామ్యం వుండాలి. అందుకు రెండు ప్రత్యేక మార్గాలు ఉన్నాయి: మహిళల పని (తరచుగా పిల్లలు, పెద్దల సంరక్షణ పని)ని సక్రమంగా విలువ కట్టాలి. ఇంటి బయట ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొనడానికి మహిళలకు తగిన మద్దతు ఇవ్వాలి. మహిళలందరూ పని చేస్తారు. కానీ వారందరికీ జీతం అందదు. 2023 నోబెల్ గ్రహీత, ఆర్థికవేత్త క్లాడియా గోల్డిన్ అమెరికా చరిత్రపై చేసిన కృషి ఈ అంశాన్నే తెలియచేస్తుంది. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ 2020లో విడుదల చేసిన భారతదేశపు మొట్టమొదటి 'జాతీయ సమయ వినియోగ సర్వే' ప్రకారం 81.2 శాతం మహిళలు ఎటువంటి చెల్లింపు లేని ఇంటి చాకిరిలో నిమగమై ఉన్నారు. అదే పురుషుల విషయానికి వచ్చేసరికి 26.1 శాతం మాత్రమే అటువంటి పనిలో వున్నారు. పురుషులు వారానికి సగటున 42 గంటల పాటు సాంప్రదాయకంగా ఆర్థిక కార్యకలాపంగా పరిగణించే ఉత్పత్తి పనుల్లో పాల్గొంటారు. స్త్రీలు 19 గంటలు పాల్గొంటున్నారు. అయినప్పటికీ మహిళలు...గృహ నిర్వహణ, పిల్లలు-వృద్ధుల సంరక్షణ, కుటుంబంలో జబ్బు పడిన వారి కోసం 34.6 గంటలు వెచ్చిస్తారు. పురుషులు ఈ విధమైన పనులకు వెచ్చించేది 3.6 గంటలు. అంటే స్త్రీలు పురుషుల కంటే 10 రెట్లు ఎక్కువగా కుటుంబ నిర్వహణ పనులలో వుంటారన్నమాట.దీనికి రెండు ఇబ్బందులు ఉన్నాయి. ఒకటి- శ్రామిక మహిళలు భయంకరమైన "రెట్టింపు భారాన్ని" ఎదుర్కొంటారు. ఇక్కడ ఇంటి బయట పని చేయడం, కుటుంబ ఆదాయానికి తోడ్పడడం వల్ల వారి ఇంటి చాకిరి ఏమీ తగ్గదు. రెండు-పిల్లలు, వృద్ధుల సంరక్షణకు వారు చేసే పనులేవీ ఆర్థిక కార్యకలాపాలుగా లెక్కించబడవు. ఈ పనులతో అలసిపోయిన మహిళలకు పురుషులతో పోల్చుకుంటే వారంలో అతి తక్కువ విశ్రాంతి సమయమే మిగులుతుంది. ఎస్‌బిఐ నివేదిక ప్రకారం ఎటువంటి చెల్లింపు లేకుండా మహిళలు చేస్తున్న పని ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నది. ఇది జిడిపిలో 7.5 శాతానికి బాధ్యత వహిస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, మహిళలు ఇంటి పని భారాన్ని మోయడమే కాకుండా, ఈ ప్రక్రియలో వారు జిడిపిని కూడా పెంచుతారు. అయినా అధికారిక రికార్డుల ప్రకారం వారు పనిచేయనట్టే లెక్క.మహిళలు చేసే శ్రమను లెక్కించే విధానాన్ని ప్రభుత్వాలు మార్చుకోవాలి. అంతర్జాతీయంగా నిర్వచించబడిన 'జాతీయ ఖాతాల వ్యవస్థ' ప్రమాణాలలో మార్పు కోసం భారతదేశం పిలుపు ఇవ్వవచ్చు. ఆ కృషికి నాయకత్వం వహించవచ్చు. తద్వారా జిడిపి గణన నుండి జనాభా గణనకు ఉద్దేశించబడిన ప్రశ్నాపత్రాలన్నింటిలో మార్పులు, చేర్పులు చేయవచ్చు. లెక్కించనప్పుడు మహిళల చాకిరీ కనిపించదు. దీని ప్రభావం కార్మిక, ఉపాధి విధానాలపై ఉంటుంది. శ్రమ లెక్కల్లో కనిపించకపోవడంతో ఇంటి చాకిరి చేసే వీరు "రక్షిత కార్మిక చట్టాల పరిధి వెలుపలే" వుండిపోతారు. అంతేగాక ఇది పనిదినాన్ని పరిమితం చేస్తుంది. కార్మిక పరిస్థితులను నియంత్రిస్తుంది. భారతదేశంలో స్త్రీలు పురుషుల కంటే రోజుకు 1.5 గంటలు ఎక్కువ పని చేస్తారు. అది కూడా ఏ విధమైన జీతం లేకుండా, అపరిశుభ్రమైన పరిస్థితుల్లో పని చేస్తారు. ఈ అంశానికి మరొక కోణం ఉంది. అదే-ఇంటి వెలుపల పని చేసే మహిళలకు మద్దతు ఇవ్వడం. తక్కువ-ఆదాయ కుటుంబాలలో, ఒక్కరే ఆదాయ వనరుగా వుండడమనేది అసంభవం. తల్లిదండ్రులు ఇద్దరూ పని చేయాల్సి ఉంటుంది. అంటే, డబ్బు సంపాదించేవారికి, కుటుంబ సంరక్షణ చూసే వారికి ఇప్పటి వరకు వున్న నమూనా విచ్ఛిన్నం కావడం ప్రారంభమవుతుంది. తక్కువ ఆదాయ మహిళలు మనం ఊహించనదానికంటే ఎక్కువగా ఎవరి మద్దతు లేకుండానే పని చేస్తున్నారు. అయితే ఈ పనిలో కనిపించే అస్థిరత కారణంగా వీరి శ్రమ గణాంకాల్లో ప్రతిబింబించదు. మహిళల పని కాలానుగుణంగా వుంటుంది. చెదురుమదురుగాను, క్రమరహితంగా కూడా వుంటుంది. వీరు తరచుగా ఇంట్లోంచే కుటుంబ వ్యాపారాలకు తోడ్పాటునందిస్తారు. నాలుగు నెలల వ్యవధిని పరిగణనలోకి తీసుకున్నప్పుడు దాదాపు 44 శాతం మహిళలు శ్రామిక శక్తిలో భాగంగా వున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అయితే దానికి కొనసాగింపుగా నాలుగు సంవత్సరాల వ్యవధిని పరిగణనలోకి తీసుకున్నప్పుడు కేవలం 2 శాతం మహిళలు మాత్రమే లెక్కల్లో వున్నారు. ఇంటి బాధ్యతలు వారిని సాధారణ ఉద్యోగం నుండి దూరంగా ఉంచుతాయి. వారు పని చేసినప్పుడు సాధారణంగా పిల్లలు వెంటే వుంటారు. నిర్మాణ ప్రదేశాలలో ప్రమాదకరమైన పరికరాలు, అధిక కాలుష్యం నీడలో పిల్లలు ఆడుతున్నారని 2013లో హార్వర్డ్ పరిశోధకులు వివరించారు. ఇది మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమైన వయస్సులో (మూడేళ్ల లోపు) వారి జీవితాలను, ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తుంది. విద్య, ఆరోగ్యం, నైపుణ్యం కోసం ఉద్దేశించిన అన్ని తదుపరి ప్రయత్నాలు, ప్రజా నిధులు బలహీనమైన పునాదిపైనే నిర్మితమయ్యాయి. పిల్లల కోసం ప్రభుత్వం ఇప్పటికే ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ప్రజా వ్యవస్థ-అంగన్‌వాడీ వ్యవస్థను నడుపుతోంది. 14 లక్షల అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరు సంవత్సరాలలోపు 8 కోట్ల మంది పిల్లలకు ఈ సేవలు అందుతాయి. అయినప్పటికీ, ఈ కేంద్రాలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మాత్రమే తెరిచి ఉంటాయి. కాబట్టి, మహిళలు పూర్తిగా ఎనిమిది గంటల పని చేయాలంటే వారికి అదనంగా సంరక్షణ కేంద్రాలు అందుబాటులో వుండడం అవసరం.

# నాటి విజ్ఞాన కేంద్రాలు.. నేటి అజ్ఞాన కేంద్రాలుగా..

ప్రభుత్వం అశాస్త్రీయమైన విధానాలు, జీవం లేని విద్య ప్రమాణాలు తో నైపుణ్యం లేని సమాజాన్ని తయారు చేస్తూనే ఉంది. ఉద్యోగాలు లేక కాదు అందుకు తగ్గ పని చేసే వాళ్ళు లేక. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలల్లో దశాబ్ద కాలంగా శ్మశాన ప్రశాంతత నెలకొంది. ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో నియామకాలు మరచి పదిహేను సంవత్సరాలయ్యింది. మెరుగైన జీతాలు లేక ప్రభుత్వ ఉపాధ్యాయులు, జీతాలే లేక ప్రైవేటు ఉపాధ్యాయులు కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఈ సంక్షోభం ఇక్కడితో ఆగదు, అజ్ఞాన సమాజం లో వికృత రూపాలు తో సామాజిక సంక్షోభం రాబోతున్నది. ఇప్పుడైనా ప్రభుత్వ సలహాదారులు, ఉపకులపతులు, విద్యా రంగంలోని నిష్ణాతులు, మేధావులు, ఉపాధ్యాయులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు మంచి జీతాలు ఇచ్చి శాస్త్రీయమైన పర్యవేక్షణ ఏర్పాటు చేసి విలువలు తో కూడిన విద్య ప్రమాణాలు ను తీసుకొని రావాలి. దశాబ్ద కాలంగా ఒక్కటంటే ఒక్క రీసర్చ్ ప్రాజెక్టు రాలేదంటే మన విశ్వవిద్యాలయాల ఘనత వేరే చెప్పనక్కర్లేదు. గతమెంతో ఘనకీర్తి దశాబ్దాల చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయాలు నేడు నిర్మానుష్యంగా ఉన్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఒక్క బోధనా సిబ్బంది పోస్టు భర్తీ చేయకపోగా, ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఇబ్బడి ముబ్బడిగా శాంక్షన్ చేసి విద్య తమ బాధ్యత కాదని చేతులు దులుపుకుంది. శతాబ్దం కిందట వెలసిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో యాభై సంవత్సరాల క్రిందట 52 విభాగాలు ఆరు వందల మంది బోధనా సిబ్బంది ఉండేవారు. ఇప్పుడు కేవలం 24 విభాగాలు పట్టుమని ఎనభై మంది సిబ్బందితో, విభాగాలు ఉన్నాయా అన్న ప్రశ్న తలెత్తుతుంది. ఇక పదిహేను సంవత్సరాల క్రిందట వెలసిన తెలంగాణ విశ్వవిద్యాలయం, పాలమూరు యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, జేఎన్టీయూ, ట్రిపుల్ ఐటీ లో బోధనా సిబ్బందిలేక శ్మశాన ప్రశాంతత నెలకొంది. ఇలాగే మరికొద్ది కాలం గడిస్తే అన్ని విభాగాలు మూసుకోవాల్సిందే. కీలకమైన విభాగాలలో బోధనేతర సిబ్బంది లేరు. పరీక్షల విభాగం, కాలేజీ డెవలప్మెంట్ సెల్, కాన్ఫిడెన్షియల్ పనులు కూడా కాంట్రాక్టు సిబ్బంది చేతుల్లోకి వెళ్ళి చాలా కాలం అయ్యింది.ఏడాదికి ఒకసారి కళాశాలలకు తనిఖీలు చేయాలన్న కనీసం ఎనిమిది వందల మంది అధ్యాపకులు కావాలి. అలాగే సెలక్షన్ కమిటీ తూతూ మంత్రంగా జరపాలన్న ఐదు వందల మంది అధ్యాపకులు కావాలి. ఉన్న అధ్యాపకులు ప్రిన్సిపాల్, రిజిస్ట్రార్, రెక్టార్, డీన్, డైరెక్టర్ అడ్మిషన్స్, అకడమిక్ అడిట్, ప్లానింగ్, రీసర్చ్, ఎవాల్యుయేషన్, కంట్రోలర్, అసిస్టెంట్ కంట్రోలర్, వైస్ ప్రిన్సిపాల్, వార్డెన్, ప్లేస్మెంట్ ఆఫీసర్, అకడమిక్ స్టాఫ్ కాలేజీ డైరెక్టర్ ఇలా ప్రతి ఒక్కరికి రెండు లేదా మూడు పోస్టులు అదనంగా ఉంటున్నాయి. వీళ్ళు బోధన మరచి చాల రోజులయ్యింది. ఒక్కటంటే ఒక్క రీసర్చ్ గ్రాంటు కు రిపోర్టు రాయడం చేతకాదు. మైనర్, మేజర్, టెక్విప్, స్టార్ట్ అప్ గ్రాంట్లు రావడం లేదు, యూనివర్సిటీ కళాశాలల్లో పరిశోధనలు పడకేసి చాలాకాలమయింది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీల భర్తీకి సెంట్రలైజ్డ్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి ఏడాది అయింది. విశ్వవిద్యాలయాల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీని ఈ బోర్డు చేపట్టనుంది. ప్రస్తుతం యూనివర్సిటీలు వేర్వేరుగా ఖాళీలను భర్తీ చేస్తున్నాయి. వేర్వేరుగా కాకుండా అన్ని విశ్వవిద్యాలయాల్లో ఉన్న ఖాళీలను ఒకే బోర్డు ద్వారా ఒకేసారి భర్తీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నరు కొత్త పద్దతిలో చిక్కులు ఉంటాయని అది యూజీసీ కి విరుద్దంగా ఉన్నట్లు తనకు తోచిందని తక్షణమే విద్యాశాఖ మంత్రి రాజభవన్ కు వచ్చి వివరణ ఇవ్వాలని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం మెడికల్ యూనివర్సిటీలు కాకుండా 15 విశ్వవిద్యాలయాలున్నాయి. ఈ విశ్వవిద్యాలయాల్లో ఖాళీల భర్తీకి వేర్వేరుగా నోటిఫికేషన్స్ విడుదలవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకున్న తర్వాత నియామకాలు చేపడుతున్నాయి విశ్వవిద్యాలయాలు. వేర్వేరుగా రిక్రూట్‌మెంట్స్ చేయడం వల్ల కొన్ని సమస్యలు వస్తున్నాయి. నిరుద్యోగులు కూడా ప్రతీ యూనివర్సిటీకి అప్లై చేయాల్సి వస్తోంది. ఇలా పలు అంశాలను, సమస్యల్ని పరిశీలించిన తెలంగాణ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో నియామకాలు వేర్వేరుగా కాకుండా ఈ 15 యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ ఒకే బోర్డు ద్వారా జరపాలని భావించింది. అందుకే కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఉంటారు. కన్వీనర్‌గా కళాశాల విద్యా శాఖ కమిషన్ మెంబర్ ఉంటారు. ఆర్థిక శాఖ, విద్యాశాఖ అధికారులు బోర్డు సభ్యులుగా ఉంటారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు విధివిధానాలు ఎలా ఉంటాయన్నదానిపై గైడ్‌లైన్స్ విడుదల కాలేదు. ఈ బోర్డు పనిచేయడానికి అయ్యే ఖర్చుల్ని తెలంగాణ ఉన్నత విద్యామండలి, యూనివర్సిటీలు సమానంగా భరిస్తాయి. ఈ బోర్డు ఏర్పాటు చేసేందుకు యూనివర్సిటీ చట్టాల్లో సవరణలను కూడా ప్రతిపాదించనుంది ప్రభుత్వం. ఏదో ఒక రూపాన ఉద్యోగం దక్కితే చాలని అభ్యర్థులు వేయికళ్లతో ఎదురు చూశారు. రిజర్వేషన్ రోస్టర్ ఎలా పాటిస్తారన్న సందేహం బిసి, ఎస్సి,ఎస్టీ వర్గాల విద్యార్థులు ఆందోళన చెందారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ పరిగణలోకి తీసుకుంటారా లేదా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. లాస్ట్ రోస్టర్ పాయింట్ ఎక్కడ నిలిచింది ఇప్పుడు ఎక్కడ నుండి మొదలవుతుంది అలాగే లోకల్ నాన్ లోకల్ సమస్య రాకుండా చూడాలి. తీవ్ర కాలయాపన చేసి, వాటిపై తమ పార్టీ వారినే కోర్టులో కేసులు వేసి నాన్చే ధోరణి అవలంబిస్తు, నియామకాలపై చిత్తశుద్ధి లేక విశ్వవిద్యాలయాలు శాశ్వితంగా మూసుకోవాల్సిన స్థితికి తీసుకొచ్చారు. ఇక ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల పరిస్థితి ఎలా ఉందంటే ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా మారింది. గత ఐదు ఆరు నెలలు గా జీతాలు లేవు, సక్రమంగా జీతాలు ఇస్తున్న కళాశాలలు అధ్యాపకులకు ముష్టి వేస్తున్నారు. ఎంటెక్ కంప్యూటర్స్ అధ్యాపకుడికి 18000/- . పీహెచ్డీ చేసిన వారికి డెబ్బై వేలు మించి ఇవ్వట్లేదు. ఇలాంటి కళాశాలలకు ఎన్బిఏ, న్యాక్ అక్రిడేషన్ ఏం ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నారు. కోర్ ఇంజినీరింగ్ బ్రాంచీలను సరండర్ చేసి దిక్కుమాలిన కోర్సులు తెచ్చుకుంటున్నారు. ఆ కోర్సులలో చదువు చెప్పే నాథుడే లేడు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఐఓటీ, విఎల్ఎస్ఐ కోర్సులకు అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. అధ్యాపకులకు ఓరియెంటేషన్ లేదు, విశ్వవిద్యాలయాలలో అకడమిక్ స్టాఫ్ కాలేజీలు లేవు. ఏవో కొన్ని విశ్వవిద్యాలయాలు జూమ్ ద్వారానో, గూగుల్ మీట్ ద్వారా నో మొక్కుబడిగా పాఠాలు చెపుతున్నారు. హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ అవి ప్రాక్టికల్స్ చేయించినప్పుడు వస్తుంది. గత రెండు సంవత్సరాలుగా దిక్కుమాలిన అకడమిక్ క్యాలండర్ వల్ల అడ్మిషన్స్ యాభై శాతం కాలేదు. సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ చివరికి ఎలెక్ట్రానిక్స్ బ్రాంచీలకు గడ్డుకాలం వచ్చింది. ఇంటర్మీడియట్ ఫలితాలు జూన్ లో ప్రకటించి అక్టోబరులో ఎంసెట్ నిర్వహిస్తే విద్యార్థులను ఇంతవరకు ఖాళీగా ఏ తల్లి తండ్రి ఉంచరు అన్న సంగతి తెలియదా ? తల్లితండ్రులు తమ పిల్లలను దిక్కుమాలిన ప్రైవేటు విశ్వవిద్యాలయంలో లక్షలు కట్టి చేరుస్తున్నారు. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు జీతాలు ఇవ్వక, అధ్యాపకులకు ఉద్యోగ భద్రత లేక, అధ్యాపకులు లేక పిల్లలకు పాఠాలు కాక, విపత్కర పరిస్థితుల్లో పరీక్షలు నిర్వహించలేక, నిర్వహించినా నెలల కొద్దీ ఫలితాలు ప్రకటించక ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో విశ్వవిద్యాలయాల అధికారులు ఉన్నారు. సరియైన విద్యా ప్రణాళిక లేకపోతే భవిష్యత్ అంధకారంగా మారనుంది. ఆరునెలలు జీతాలు ఇవ్వలేని ప్రైవేటు కళాశాల యజమానులను, విశ్వవిద్యాలయం అభివృద్ధి పై ఏమాత్రం శ్రద్ధ చూపని వారిని ఉపకులపతులుగా, రిజిస్ట్రార్, నియంత్రణ మండలి కార్యదర్శులు గా, పాలక మండలి సభ్యులుగా, సలహాదారులుగా నియమిస్తే ఇలాగే ఉంటుంది.

# అందరూ పిల్లలే కదా, అదే నెత్తురూ అవే కన్నీళ్లూ!

యువల్ నోవహ్ హరారీ అనే ప్రసిద్ధ రచయిత ఇట్లా అంటున్నాడు: ఈ గాజా యుద్ధం ముగిసేదాకా మానవత్వాన్ని కాపాడుకోవాలి, ఇజ్రాయిలీలలో అధికసంఖ్యాకులు ఇప్పుడు పాలస్తీనియన్లల స్థితికి సానుభూతి చూపించగలిగే మానసిక బలంతో లేరు. సొంత వేదనతోనే వారి మనస్సంతా నిండిపోయింది, ఇంకొకరి నెప్పి గురించి ఆలోచించగలిగే స్థితే లేదు. పాలస్తీనీయులూ అంతే, వారి బాధతోనే వారికి సరిపోతోంది, ఇతరుల సంగతి ఎక్కడ చూస్తారు? ఈ పరిస్థితికి బయట ఉన్నవారు, ఈ భీకర వాస్తవికతలోని ఒకపార్శ్వాన్ని యథాలాపంగా చూడడం కాకుండా, అందరు బాధితులతో సహానుభూతి చెందాలి, శాంతి కోసం చోటు మిగల్చడానికి సహాయపడాలి. ఈ శాంతి స్థలాన్ని వేం ఇప్పుడు నిర్వహించలేం. మీకు అప్పగిస్తున్నాం, ఈ గాయాలన్నీ మానిపోవడం మొదలయ్యాక, ఇజ్రాయిలీలు, పాలస్తీనియన్లు ఆ స్థలంలో జీవించడం మొదలుపెడతారు.చాలా ఉదాత్తంగానూ, మానవత్వపు సంవేదనలతోనూ చెబుతున్నట్టు ఉన్నాయి ఆ మాటలు! "సేపియన్స్" దగ్గర నుంచి "అన్ స్టాపబుల్ అజ్" దాకా అనేక పుస్తకాలలో మానవుల పరిణామాన్ని, మానవుల ఘనవిజయాలను ఎంతో ఆసక్తికరంగా రాసి ప్రసిద్ధి పొందిన ఈ యూదు రచయిత, మనోభావాలలో రాజకీయ స్పందనలలో మాత్రం సగటు యూదు మేధను దాటలేకపోయారు. 'గాయాలన్నీ మానిపోవడం' అంటే, గాజా ఆసాంతం నేలమట్టం అయిపోయి, చావగా మిగిలిన జనమంతా గుడారాల కింద జీవించే స్థితి రావడమన్న మాట! సమస్య అంతా అక్టోబర్ 7 నాడు హమాస్ చేసిన దాడులతోనే మొదలయిందని




హరారీ కూడా అనుకుంటున్నారు, చెబుతున్నారు. హమాస్ మీద యుద్ధంలో ఇజ్రాయిల్ తన భూభాగాన్ని, ప్రజలను రక్షించుకోవలసిన కర్తవ్యం ఉన్నదని నమ్ముతున్నారు. హమాస్ లేని వెస్ట్ బ్యాంక్‌లో కూడా శాంతి లేదని, ఇజ్రాయిల్ సైనికుల హింసకు పాలస్తీనా పిల్లలు బలి అవుతూనే ఉన్నారని ఆయన హాయిగా విస్మరించారు. శాంతియుత సహజీవనానికి అవకాశం లేకుండా ఆక్రమణాధిపత్యానికి కారకులెవరో చూడడం ఆయనకు ఇష్టం ఉండదు. అయితే, కర్తవ్యనిర్వహణ చేయడంతో పాటు మానవత్వాన్ని కూడా ఇజ్రాయిల్ నిలబెట్టాలని, హమాస్‌కు పాలస్తీనియన్లకు తేడా చూడాలని ఆయన హితవు చెబుతున్నారు. ఇజ్రాయిల్ అట్లా చూడడం లేదని, చూడబోదని కూడా ఆయనకు తెలుసు. యుద్ధాంతాన హమాస్ పూర్తిగా నిరాయుధమై గాజా పట్టీ, నిస్సైనికం అవుతుందని, అప్పుడు గాజా సరిహద్దుకు ఈ ఒడ్డున ఇజ్రాయిలీలు, ఆ ఒడ్డున పాలస్తీనియన్లు సుఖశాంతులతో వర్థిల్లుతారని హరారీ ఆశపడుతున్నారు, ఆశ పెడుతున్నారు కూడా. మంచి కాలం ముందు ఉందని, అప్పటిదాకా చంపుకోనివ్వమని అడుగుతున్నారు! 'టైమ్' పత్రికలో హరారీ రాసిన వ్యాసం, సుమారు ఇరవైరోజులుగా పాలస్తీనా, ఇజ్రాయిల్ హింసల నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న కథనాల స్వభావాన్ని ప్రతిఫలిస్తున్నది. కొనసాగనున్న తీవ్ర మారణకాండకు రకరకాల సమర్థనలను రూపొందే క్రమాన్ని తెలియజేస్తున్నది. అక్టోబర్ 7 నాడు, అనేక మార్గాలలో సరిహద్దులను దాటుకుని ఇజ్రాయిలీ గ్రామాలపై, పట్టణాలపై మెరుపుదాడి చేసి, అడ్డం వచ్చినవారిని హతమార్చి, అనేకమందిని బందీలుగా తీసుకుని హమాస్ భీతావహం సృష్టించింది. దాడి జరిగిన తరువాత మిగిలిన దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. పిల్లల మీద, వృద్ధుల మీద జరిగిన మారణకాండ క్షమార్హం కానిది. పసిపిల్లలను కూర్చోబెట్టి నడిపించే క్రిబ్స్ మీద, ఆటబొమ్మల మీద అంటిన నెత్తుటి మరకలు మనసులను కలచివేశాయి. ఎవరు మాత్రం నిస్సహాయుల మీద దాడిని హర్షించగలరు? ఇజ్రాయిల్ సమాజం తీవ్రమయిన దిగ్భ్రాంతికి, వేదనకు గురికావడం సహజం. కోపంతో ఆవేశంతో ఊగిపోవడమూ సహజమే. ఏ ఫలితాలను, ప్రయోజనాలను ఆశించి హమాస్ ఆ దాడులకు పాల్పడిందో, వాటిని నెరవేర్చుకుందో, లేక, పాలస్తీనా ప్రజానీకానికి తీరని అపకారం చేసిందో భవిష్యత్తు చెబుతుంది. ఈ చర్యలకు హమాస్ ఒక సంస్థగా బాధ్యత వహించవలసి ఉంటుంది. ఏ ఘోరాన్నీ మరో ఘోరంతో పోల్చి ఎక్కువ చేయడం, తక్కువ చేయడం సరికాదు కానీ, ఇజ్రాయిల్ ఎదుర్కొన్న హింస ఆ సమాజానికి అరుదైనదే. హిట్లర్ చేతిలో అనుభవించిన 'హోలోకాస్ట్' తరువాత ఇంత పెద్ద సంఖ్యలో యూదులకు ప్రాణనష్టం జరగడం ఇదే! అన్ని రకాలుగా సురక్షితంగా ఉండే భద్రజీవులు, బలవంతులు ఒక ప్రత్యేక సందర్భంలో బాధితులయినప్పుడు, ఆ బాధ జగత్ప్రళయంగా కనిపిస్తుంది..పాలస్తీనా అనుభవంలో మాత్రం ఈ హింస అనుదిన వాస్తవం. మంగళవారం నాడు గాజామీద జరిగిన దాడులలో కూడా 700 మంది చనిపోయారు. అందులోనూ పసిపిల్లలు ఎందరో ఉన్నారు. వెస్ట్ బ్యాంక్‌లో సగటున వారానికి ఒకరు చొప్పున పాలస్తీనా పిల్లలు ఇజ్రాయిలీ భద్రతాదళాల చేతిలో చనిపోతూనే ఉన్నారు. 2008 నుంచి 2020 దాకా ఎందరు పాలస్తీనియన్లు పోరాటంలో చనిపోయారో, గత ఇరవై రోజుల్లో గాజా పట్టణంలో అందరు చనిపోయారు. గాజాభవనాల శిథిలాల కిందట ఇంకా రెండువేల మంది ఉన్నారు. అందులో పసిపిల్లలు ఎందరో? 1400 మందిని హతమార్చిన దుర్మార్గం కలిగించే ఆక్రోశం, ఈ ఆరువేల మంది విషయంలో ఎందుకు కలగదు? పౌరుల హత్య ఉగ్రవాదమైనప్పుడు, ఒక్కరినే ఉగ్రవాదులనడం ఎందుకు? ఆత్మరక్షణహక్కు ఇజ్రాయిల్‌కు ఉన్నప్పుడు, తమ దేశంలో తాము పరాయిలైపోయి, ఆక్రమణదారుల చేతిలో అణగారిపోతున్న పాలస్తీనియన్లకు ప్రతిఘటించేహక్కు ఉండదా? వీర యూదువాదుల సంగతి సరే. పాలస్తీనా ఒక అణగారిన మైనారిటీగా దేశంలో ఒక మూలన పడి ఉండాలి తప్ప రెండు రాజ్యాలను వాళ్లు ఒప్పుకోరు. ఇక ఇజ్రాయిల్‌నే గుర్తించము పొమ్మనే హమాస్‌ను వాళ్లు అంగీకరించే ప్రశ్నే ఉండదు.

## పైలట్ రోహిత్ రెడ్డి పాదయాత్ర





తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ పాత తాండూర్ లోని భారత రాష్ట్ర సమితి తాండూర్ అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి పాదయాత్ర ప్రారంభ కార్యక్రమాన్ని కోటేశ్వర దేవాలయంలో పూజలు చేసి ప్రారంభించారు. 18వ వార్డు 17వ వార్డు పదరోవ వార్డు 14వ వార్డు గుండమ్మ గుడి దగ్గర పూజలు చేసి అదే విధంగా వివిధ వార్డులలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా నిజం షా దర్గాలో పూజలు చేసిన అనంతరం మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. తాండూర్ అనేక రంగంలో అభివృద్ధి దశగా తీసుకెళ్తున్నానని ఇంకా అభివృద్ధి అవుతుందని తాండూర్ ప్రాంతం చూడదగ్గ ప్రాంతంగా పేరు తెచ్చుకుంటుందని అన్ని గ్రామాలలో ప్రగతి పనులు చురుకుగా జరుగుతున్నాయని అనేక రంగాల్లో అభివృద్ధి చేయడం చేస్తానని పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రసంగించారు. క్రమంలో అనేక మంది జనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్ వైస్ చైర్మన్లు జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్ రాజు గౌడ్, హనుమాన్ గుడి దేవాలయ సంస్థ చైర్మన్ సంజీవరావు వార్డ్ కౌన్సిలర్లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరాంకుశం లక్ష్మమ్మ దిశదినకర్మకు హాజరైన కలయిక వాకర్స్ క్లబ్ సభ్యులు



మధిర రూరల్ అక్టోబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కలయికవాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, పరాంకుశం శ్రీనివాసరావు మాతృమూర్తి, స్వర్గీయ లక్ష్మమ్మ ఇష్ఠబంతి కార్యక్రమం ఈరోజు లడక్ బజారులోని వారి స్వగృహంలో పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమానికి కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ళ బాలకోటేశ్వరరావు, వాకర్స్ సభ్యులు టి.వి.రెడ్డి, నంబూరు శ్రీహరి, వేమూరి సునీల్, రమేష్, వాసంశెట్టి కోటేశ్వరరావు, దురిశాల జగన్మోహన్ రావు, కాజా శ్రీనివాసరావు, అప్పన లక్ష్మీనారాయణ, చెండ్యాల కోటేశ్వరరావు, వంగూరి గోపి కటికల సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## కారు గుర్తుపై ఓటేసి లింగాల కమల్ రాజును ఆశీర్వదించండి



మధిర రూరల్ అక్టోబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో బయ్యారం గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మనతో కలసి అధికారుల వద్దకు వచ్చి పరిష్కారం చూపిన నాయకుడు లింగాల కమల్ రాజుమనలో ఒక్కడిగా మనతోనే ఉండే నాయకున్ని గెలిపించి అసెంబ్లీకి పంపిద్దాం మండలం పరిధిలో బయ్యారం గ్రామంలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్ లో కారు గుర్తుపై ఓటేసి లింగాల కమల్ రాజు ఆశీర్వదించాలని మధిర మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి కోరారు గురువారం నాడు సాయంత్రం మధిర మండలం బయ్యారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోని అందించి లింగాల కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ ఓటును అభ్యర్థించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, కేసిఆర్ కిట్, 24 గంటల విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్, కుల వృత్తుల వారికి అవసరమైన సంక్షేమ పథకాలకు మద్దతుగా నిలిచేందుకు కారు గుర్తుపై ఓటేసి లింగాల కమల్ రాజు శాసనసభ్యునిగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మనతో కలిసి జిల్లా కలెక్టర్ వద్దకు సహా పలువురు అధికారుల వద్దకు వచ్చి ఆ సమస్య పరిష్కారానికి కృషిచేసిన నాయకుడు లింగాల కమల్ రాజు గుర్తు చేశారు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ గ్రామాల్లో పర్యటించి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన లింగాల కమల్ రాజు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారుగ్రామ శాఖ అధ్యక్షుడు మర్కకట్ల రాకేష్ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఒక్క అవకాశం ఇవ్వండి మీ సేవకుడిగా పని చేస్తా : లింగాల కమల్ రాజు



మధిర అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేస్తున్న లింగాల కమల్ రాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాలితెలంగాణ ఏర్పడిన తరువాత మధిర రూపురేఖలు మారాయిలి ఒక్క అవకాశం ఇవ్వండి మీ సేవకుడిగా పని చేస్తా. అందుబాటులో ఉండే నాయకుడు కావాలో... హైదరాబాదులో ఉండే నాయకుడు కావాలో ఒక్క నిమిషం ఆలోచించండి ఇంటింటి ప్రచారం నిర్వహించిన మధిర నియోజక వర్గ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు మున్సిపాలిటీలోపరిధిలో పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి నేరుగా ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించిన బి ఆర్ఎస్ పార్టీ మధిర నియోజక వర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత సొసైటీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ కరివేదల సుధాకర్ అరిగి శ్రీను శంకరాచారి వంకాయలపాటి నాగేశ్వరావు రజిని వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఈనెల 28 నుండి బస్సు యాత్ర


తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి ఈనెల 28న బస్సు యాత్ర ప్రారంభమవుతుందని కాంగ్రెస్ తాండూర్ ప్రారంభం నుండి ప్రారంభం కానుంది. కర్ణాటక కాంగ్రెస్ పార్టీ ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మన రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సీఎల్పీ నేత బట్టి విక్రమార్క బస్సు యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారం రోజు తాండూరు రానున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బస్సు యాత్ర ప్రారంభం కానుంది. తాండూర్ కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి ఈ విషయమై అధికారికంగా ప్రకటించారు.

## ఆరేపల్లి మోహన్ ప్రచార కార్యక్రమం



శంకరపట్నం అక్టోబర్ 27 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలంలోని కన్నాపూర్, ధర్మారం, గద్దపాక గ్రామాలలో మానకొండూరు నియోజకవర్గం బిజెపి పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నటువంటి ఆరెపల్లి మోహన్ గ్రామాల్లో ఇంటింటికీ ఓటర్ల వద్దకు వచ్చి తను చేయబోయే పనుల గురించి బిజెపి పార్టీ చేసినటువంటి పనుల గురించి పథకాల గురించి మానకొండూరు నియోజకవర్గం ఓటర్లకు తెలియజేశారు. మరొకసారి ఎన్నికల్లో తనని గెలిపించాలని కొరారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల బిజెపి పార్టీ కార్యకర్తలు, ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లోని ఓటర్లు అరేపల్లి మోహన్ కి ఘన స్వాగతం పలికారు. మహిళల కోలాటాల నృత్యాలు , డప్పు చప్పుడుల మధ్య జోరుగా ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## శంకరపట్నంలో కవ్వంపల్లి జోరుగా ప్రచారం



శంకరపట్నం అక్టోబర్ 27 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం వంకాయ గూడెం, మక్తా, మొలంగూర్ గ్రామ పరిధిలోని గుడాటిపల్లిలో శుక్రవారం మానకొండూరు కాంగ్రెస్ అభ్యర్థి, డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో కవ్వంపల్లి మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నిరుపేదల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు పాటించాలి

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి

సత్తుపల్లి. అక్టోబర్.27 :వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కల్లూరు ఆర్డీఓ అశోక చక్రవర్తి అన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పక్షాలతో ఏర్పాటుచేసిన సమావేశంలో అశోక చక్రవర్తి మాట్లాడుతూ అక్టోబర్ 30 వ తారీకు వరకు కొత్త ఓట్ల కోసం అప్లై చేసుకోవచ్చున్నారు. రాజకీయ పార్టీ నాయకులు పోటీ చేయనున్న అభ్యర్థులు నిర్వహించుకునే సభలు, ప్రచారం చేసుకునేందుకు ఉపయోగించే వాహనాలకు తప్పనిసరిగా 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలన్నారు. ఓటరు స్లిప్పులను ఓటర్లకు వీలున్నంత త్వరగా నామినేషన్ల ఆఖరి రోజు నుంచి అందజేయనున్నట్లు తెలిపారు. తమ ఓటు ఎక్కడ ఉందో అనే సందిగ్ధం లో ఉన్న ఓటర్లకు వారి ఓటు ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు పలుచోట్ల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## ఉప్పల్లో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



మేడిపల్లి, అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఉప్పల్ డివిజన్ ఉప్పల్ హిల్స్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన డిక్లరేషన్ల గురించి వివరిస్తున్నారు.ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ ఇచ్చే 6 గ్యారంటీలు ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి మందుముల పరమేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కార్పొరేటర్ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోరంపేట కృష్ణ,ఈగ అంజయ్య,బుసం రఘునాథ్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, దుర్గం నవీన్ యాదవ్,,వి అబ్బయ్య,శ్రీను గౌడ్,రామ్ చందర్ ,గోవింద్, శ్రీనివాస్ రెడ్డి,గోవింద్ కుమారా స్వామి, రవీందర్,మల్లేష్, సుధాకర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డికి పెరుగుతున్న మార్నింగ్ వాకర్స్ మద్దతు



మేడిపల్లి, అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ వాకర్స్ తో వాకింగ్ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్ లో బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి వాకర్స్ అసోసియేషన్ సభ్యులుతో చాయిపే ములాఖత్ పేరుతో ఆత్మీయంగా కలవడం జరిగింది. తెలంగాణ సాధించిన తర్వాత కేసీఆర్ చేసిన అభివృద్ధిని, అలాగే అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను, ఎన్నికల మేనిఫెస్టోను, కేటీఆర్ నాయకత్వంలో పెరిగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వాకర్స్ కు వివరిస్తూ, తెలంగాణకు బీఅర్ఎస్ పార్టీ, కేసిఆర్ రే శ్రీరామరక్ష అని తెలుపుతూ, తెలంగాణను దేశంలో అగ్రభాగాన నిలిపిన లెజెండ్ కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోవాలంటే, ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని లక్ష్మారెడ్డి వాకర్స్ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, చిల్కనగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మరియు పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



















# తెలంగాణకు కాంగ్రెస్ నేతల క్యూ...

హైదరాబాద్, అక్టోబరు 27, :అభ్యర్థుల ఎంపికలో ఆలస్యం జరుగుతున్నా... ఎన్నికల ప్రచారంలో మాత్రం కాంగ్రెస్ దూకుడు పెంచుతోంది... కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది.. ఆ క్రమంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు మరోసారి తెలంగాణ పర్యటనకు విచ్చేయనున్నారు ... రాష్ట్రంలో ఇప్పటికే ఒక విడత బస్సు యాత్ర పూర్తి చేసిన రాహుల్.. రెండో విడత బస్సు యాత్రకు రెడీ అయ్యారు.. మరోవైపు పాలమూరు ప్రజాభేరి సభకు ప్రియాంకగాంధీ హాజరు కానున్నారు.. సంబంధిత ఏర్పాట్లలో టీపీసీసీ నేతలు బీజీ అయిపోయారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తెలంగాణ పర్యటనకు రానున్నారు ... రెండో విడత బస్సు యాత్రను ఆయన వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభిస్తారని



గాంధీభవన్ వర్గా లు వెల్లడించాయి ... అయితే రాహుల్‌గాంధీ ఎక్కడ పాల్గొంటారనేది ఖరారు కావాల్సి ఉందంటున్నారు ... మొదటి విడత బస్సు యాత్రలో భాగంగా మూడు రోజులపాటు ఉత్తర తెలంగాణలోని 8 నియోజకవర్గాల్లో పర్యటించిన రాహుల్ ఈసారి దక్షిణ తెలంగాణలో పర్యటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

ఇక, ప్రియాంకాగాంధీ ఈనెల 31న కొల్లాపూర్‌లో జరిగే పాలమూరు ప్రజాభేరి సభకు హాజరు కానున్నారు ... ఆ రోజు సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయానికి రానున్న ఆమె అక్కడి నుంచి నేరుగా వెళ్లి కొల్లాపూర్ సభలో పాల్గొంటారని పార్టీ నేతలు వెల్లడించారు ... మాజీ మంత్రి జూపల్లి పార్టీలో చేరిక సందర్భంలోనే ప్రియాంకా గాంధీతో కొల్లాపూర్‌లో సభ ఏర్పాటు చేయించాలని భావించినా ...అప్పుడు సాధ్యం కాకపోవడంతో ఇప్పుడు ఆమెతో సభ నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది ... మరోవైపు రాష్ట్ర నేతలు మొదటి విడత బస్సు యాత్ర షురూ చేయనున్నారు

రెండు రోజుల పాటు మాణిక్‌రావ్ ఠాక్రే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి, వీహెచ్‌తోపాటు మొత్తం 10 మంది నాయకులు రోజుకు రెండు నియోజకవర్గాల చొప్పున 40 నియోజకవర్గాల్లో పర్యటించేలా షెడ్యూల్ తయారు చేస్తున్నారు ... ఈ రెండు రోజులపాటు ఆయా నియోజకవర్గాల్లో గడప గడపకూ వెళ్లి ఆరు గ్యారంటీ పథకాల కార్డులను పంపిణీ చేయడంతోపాటు స్థానికంగా ఏర్పాటు చేసే సభల్లో కూడా నేతలు పాల్గొననున్నారు.

పార్టీ అభ్యర్థుల ఖరారు కోసం ఢిల్లీలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమవుతోందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు ... అభ్యర్థుల ఎంపికలో అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందని, సీఈసీ నిర్ణయమే ఫైనల్ అని ఆయన వెల్లడించారు.. ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ అసెంబ్లీ స్థానాలను మైనార్టీ నేతలు అడుగుతున్నారని, పార్టీ కూడా మైనార్టీలకు న్యాయం చేస్తుందంటున్నారు.... వాస్తవానికి మహేశ్‌కుమార్‌గౌడ్ నిజామాబాద్ అర్బన్ స్థానాన్ని ఆశిస్తున్నారు .. రాష్ట్ర నాయకత్వం ఆయనకు టికెట్ ఇచ్చేందుకు సానుకూలంగానే ఉన్నా ఆయనకు మైనార్టీ సెగ తప్పదంటున్నారు ... మరోవైపు ఇదే స్థానం తనకు కేటాయించాలని మాజీ పీసీసీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ తనయుడు ధర్మపురి సంజయ్ కూడా గట్టిగా పట్టుపడుతున్నాడు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



మధిర రూరల్ అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో భాగంగా మార్నింగ్ వాక్ లో మధిర మున్సిపాలిటీ పరిధి లోని జిలుగుమాడు గ్రామం లో మల్లు భట్టి విక్రమార్క తనయుడుమల్లు సూర్య విక్రమాదిత్యలి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల గ్యారెంటీ పత్రాలను ప్రజలకు అందజేస్తూ రాబోయే ఎన్నికల్లో లిమల్లు భట్టి విక్రమార్కలి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కాంగ్రెస్ పార్టీ నుండి నాయకులు కోరారు . ఈ కార్యక్రమంలో త్రివేదల వెంకటేశ్వరరావు దేవి శెట్టి రంగా ఎర్రగుంట్ రమేష్ నవీన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గగన్ యాన్ కు 90 బిలియన్‌ల ఖర్చు

బెంగళూరు, అక్టోబరు 27,:ఇస్రో గగన్‌యాన్ మిషన్ విజయవంతంగా పూర్తైంది. ఆస్ట్రోనాట్‌లను స్పేస్‌లోకి పంపించడంలో కీలకమైన సీఈఎస్ ని టెస్ట్ చేసేందుకు ఈ ప్రయోగం చేపట్టిన ఇస్రో...సక్సెస్ అయింది. క్రూ ఎస్కేప్ సిస్టమ్ పైనే ప్రధానంగా దృష్టి పెట్టింది. ఆస్ట్రోనాట్‌లను సురక్షితంగా ల్యాండ్ చేసే ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఇది. క్రూ మాడ్యూల్ గాల్లో ఉన్నప్పుడు క్రూ ఎస్కేప్ సిస్టమ్ యాక్టివేట్ అవుతుంది. ఆ సమయంలో ఫ్లైట్ కండీషన్ ఏంటో తెలుసుకునేందుకు ఇస్రోకి వీలవుతుంది. క్రూ మాడ్యూల్ నుంచి క్రూ ఎస్కేప్ సిస్టమ్ విజయవంతంగా విడిపోతుందా లేదా అన్నది పరీక్షిస్తారు. ప్రస్తుతం చేసింది కూడా అదే. భవిష్యత్‌లోనూ మరిన్ని టెస్ట్‌లు చేసేందుకు ప్లాన్ చేసుకుంది ఇస్రో. ఓజీఇష్ట్ర ఔబీఎఎవతీ 1.2 వద్ద ఎం–ఆ1 మిషన్ అబార్ట్ అయ్యేలా సెట్ చేసింది. గగన్‌మిషన్‌తో ద్వారా ఇస్రో ముగ్గురు వ్యోమగాముల్ని స్పేస్‌లోకి పంపాలని లక్ష్యంగా పెట్టుకుంది. 400 కిలోమీటర్ల ఎత్తులోని ఆర్బిట్‌లోకి ఈ ముగ్గురినీ పంపాలనుకుంటోంది. మూడు రోజుల పాటు ఈ మిషన్ కొనసాగుతుంది. ఆ తరవాత వాళ్లను సురక్షితంగా భూమి మీదకి తీసుకురావడంతో ఈ మిషన్ పూర్తవుతుంది. బెంగళూరులోని లో ఈ ఆస్ట్రోనాట్స్‌కి శిక్షణ అందించనున్నారు. క్లాస్‌రూమ్ ట్రైనింగ్, ఫిజికల్ ఫిట్‌నెస్ ట్రైనింగ్, సిమ్యులేటర్ ట్రైనింగ్, ఫ్లైట్ సూట్ ట్రైనింగ్ ఇస్తారు. దశల వారీగా ఈ మిషన్‌ని ప్రయోగించనుంది ఇస్రో. ఇప్పటికే తొలి దశ విజయవంతంగా పూర్తైంది. ఈ మిషన్ కోసం 90 బిలియన్‌ల ఖర్చు చేయనుంది ఇస్రో. ఇప్పటికే సోవియట్ యూనియన్, అమెరికా, చైనా స్పేస్‌లో వ్యోమగాముల్ని పంపాయి. గగన్‌యాన్ మిషన్ సక్సెస్ అయితే...ఈ జాబితాలో భారత్ కూడా చేరనుంది. తొలి దశ పూర్తైంది కాబట్టి ఇకపై పూర్తి స్థాయిలో దీన్ని ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది ఇస్రో. వచ్చే ఏడాది ఓ హ్యూమనాయిడ్ రోబోని గగన్‌యాన్ స్పేస్ క్రాఫ్ట్ ద్వారా పంపేందుకు ఇస్రో అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఫిమేల్ రోబోకి ఎనీఎఎతిబీటీజీ అనే పేరు కూడా పెట్టింది. 2019లోనే ఈ ఫిమేల్ హ్యూమనాయిడ్‌ని ప్రపంచానికి పరిచయం చేసింది. తొలిసారి 1984లో భారతీయుడైన రాకేశ్ శర్మ రష్యన్ స్పేస్ క్రాఫ్ట్‌లో అంతరిక్షంలోకి వెళ్లాడు. అక్కడ దాదాపు 21 రోజుల 40 నిముషాల పాటు ఉన్నాడు. ఇప్పటికే చంద్రయాన్ 3 మిషన్ సక్సెస్‌తో ప్రపంచవ్యాప్తంగా ఇస్రో పేరు మారుమోగుతోంది. అంతరిక్ష రంగంలో మిగతా దేశాలకు ఏమీ తీసిపోమన్న సందేశాన్ని ఇస్తోంది. అటు కేంద్ర ప్రభుత్వం కూడా స్పేస్ ఇండస్ట్రీకి ప్రోత్సాహం అందిస్తోంది. ఫలితంగా..వరుస పెట్టి కీలకమైన ప్రయోగాలను చేపడుతోంది. అందులో భాగంగానే గగన్‌యాన్‌కి శ్రీకారం చుట్టింది. 2025 నాటికి పూర్తి స్థాయిలో ఓ ఆస్ట్రోనాట్‌ని స్పేస్‌లోకి పంపాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## తెలంగాణలో కర్ణాటక రైతులు...




హైదరాబాద్, అక్టోబరు 27, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ? ఆరోపణలు, ప్రత్యారోపణలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్‌కు అనుకూలంగా పరిస్థితులు మారుతున్నాయని తెలుసుకున్న అధికార బీఆర్ఎస్‌లో ఆందోళన మొదలైంది. దీంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థుల వరకు అందరూ కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తున్నారు.తెలంగాణలో 24 గంటల విద్యుత్‌పై ఇప్పటికే తెలంగాణలో సవాళు ్ల, ప్రతిసవాళ్లు నడుస్తున్నాయి. తాము మాత్రమే దేశంలో 24 గంటల కరెంటు ఇస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు చెబుతుంటే.. 24 గంటల కరెంటు వస్తే తాను రాజీనామా చేస్తానని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఛాలెంజ్ చేశారు. దీనికి కేటీఆర్ కరెంటు తీగలను పట్టుకుంటే తెలుస్తుందని ఎద్దేవా చేశారు.ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు కర్ణాటకలో అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల తీరును ఎండగడుతున్నారు. ఆరు నెలల క్రితం ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ అలవికాని హామీలు ఇచ్చిందని, వాటిని నమ్మి ప్రజలు గెలిపిస్తే.. ఆరు నెలలు గడిచినా అమలు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ తెలంగాణలో కూడా అలాంటి హామీలే ఇస్తుందని ఆరోపిస్తున్నారు. నమ్మి మోసపోవద్దని సూచిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే వ్యవసాయాని 3 గంటల కరెంటు కూడా రాదంటున్నారుకర్ణాటకలో కూడా కాంగ్రెస్ హామీలు అమలు కావడం లేదనడానికి అక్కడి రైతుల ఆందోళనలే నిదర్శనమని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కానీ, అక్కడ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కొనసాగుతోంది. రేషన్ ఇస్తున్నారు. కరెంటు సరఫరా జరుగుతోంది. ఒకవేళ ఇవి రాకపోతే అక్కడి రైతులు ప్రజలు ఇప్పట్కి కే ఉద్యమించేవారు. బస్సుల్లో ఉచిత ప్రయాణంపై అధికారంలోకి వచ్చిన పక్షం రోజులకే మహిళలు ఆందోళన చేశారు. 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌పైనా ఆందోళనలు చేశారు. తాజాగా రైతులు కూడా ఆందోళన చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమైన మంత్రి కేటీఆర్ ఆరోపిస్తున్నారు.కాంగ్రెస్ నాయకులు తెలంగాణలో 24 గంటల కరెంటుపై చేసిన ఛాలెంజ్‌ను బీఆర్ఎస్ నాయకులు స్వీకరించడం లేదు. గ్రామాల్లోకి రమ్మంటే వెళ్లడం లేదు. పైగా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపణలు చేస్తున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ మోసం చేస్తే.. అక్కడి మీడియా ఉంది, అక్కడ ప్రతిపక్షాలు ఉన్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ నేతలను పంపించి అక్కడి పరిస్థితులపై వీడియో తీసి చూపించే అవకాశం ఉంది. కానీ, బీఆర్ఎస్‌గానీ, బీజేపీ గానీ, అలాంటి పని చేయకుండా ఊరికే ఆరోపణలు చేస్తూ పబ్బం గడుతపుతోంది.ఇక అసెంబ్లీ ఎన్నికల వేళ.. కర్ణాటక రైతులు తెలంగాణలో ఆందోళన చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. కొడంగల్, గద్వాలలో కర్ణాటక రైతులు తమకు కరెంటు రావడం లేదని నిరసన తెలిపారు. ఇక్కడ ఆందోళన ఏంటంటే.. కాంగ్రెస్‌ను గెలిపించాలని రేవంత్‌రెడ్డి, బీజేపీని గెలిపించాలని డీకే.అరుణ ప్రచారం చేశారని, అందుకే వారిని అడిగేందుకు ఆందోళన చేస్తున్నామంటున్నారు. కానీ, ఈ నిరసన పూర్తిగా బీఆర్ఎస్ చేయిస్తున్నదే అన్న ఆరోపణలు వస్తున్నాయి.మొత్తంగా కర్ణాటకను చూపి, కాంగ్రెస్ హామీలు నమ్మొద్దనేలా బీఆర్ఎస్ నేతలు తెలంగాణలో విస్తృతంగా ప్రచారం చేయిస్తున్నారు. మరి ముందు ముందు ఇలాంటి ప్రచారం ఎంతవరకు వెళ్తుందో చూడాలి.

## నవంబర్ 14 లోపు ఇంటర్ ఫీజు చెల్లించాలి

హైదరాబాద్, అక్టోబరు 27, :తెలంగాణ ఇంటర్ పరీక్షల ఫీజు గడువు తేదీలను విడుదల చేసింది ఇంటర్ బోర్డు. నవంబర్ 14వ తేదీ వరకు ఫీజు గడువును నిర్ణయించింది. రూ.100 జరిమానాతో నవంబర్ 16వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొంది. రూ.500 ఫైన్ తో నవంబర్ 25 వ తేదీ నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు.. రూ.1000 జరిమానాతో డిసెంబర్ 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఫీజు కట్టవచ్చని వెల్లడించింది. రూ.2 వేల జరిమానాతో డిసెంబర్ 15వ తేదీ నుంచి డిసెంబర్ 20వ తేదీ వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉంటుందని ఇంటర్ బోర్డు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మొదటి సంవత్సరం విద్యార్థులు(రెగ్యూలర్) రూ. 510, ఒకేషనల్ రెగ్యులర్ విద్యార్థులు రూ. 730, రెండో ఏడాది ఆర్ట్స్ విద్యార్థులు రూ. 510, సైన్స్, ఒకేషనల్ విద్యార్థులు రూ. 730 చొప్పున ఫీజు చెల్లించాలని వెల్లడించింది. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మరో నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పరీక్షలతో పాటు సిలబస్ కు సంబంధించి పలు మార్పులు తీసుకొచ్చిన బోర్డు?. తాజాగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించే ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షను తొలగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. ఫలితంగా ఇంటర్ తొలి సంవత్సరం విద్యార్థులు ఇకపై ఒక ఇంటర్నల్ పరీక్షను మాత్రమే రాయాల్సి ఉంటుంది.గతంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు రెండు ఇంటర్నల్స్ పరీక్షలు రాయాల్సి ఉండేది. ఇందులో ఒకటి ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ ఉండగా? మరొకటి ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పేపర్ ఉండేది. అయితే ఈ ఏడాది నుంచే ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ ను తీసుకొచ్చారు. దీంతో ఒక ఇంటర్నల్ పేపర్ ను తొలగించాలని బోర్డు నిర్ణయం తీసుకుంది. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పాఠ్యాంశాలను లాంగ్వేజెస్ సబ్జెక్టుల్లో విలీనం చేయడంతో ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్టు ఇంటర్ బోర్డు వెల్లడించింది. ఇక ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను యథాతథంగా ఉంటుందని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. వంద మార్కులకు నిర్వహించే ఈ పరీక్ష కేవలం క్వాలిఫైయింగ్ పేపర్ మాత్రమే. ఈ మార్కులను రెగ్యులర్ మార్కుల్లో కలపరు.ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ లో ప్రాక్టికల్స్ ఉండనున్నాయి. మొత్తం 100 మార్కులకు ఎగ్జామ్ ఉండగా?. 80 మార్కులకు థియరీ, 20 మార్కులు ప్రాక్టికల్స్ కు ఉంటాయి. విద్యార్థులు రికార్డు కూడా రాయాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా ఇంగ్లీష్ కు అత్యధిక ప్రాధాన్యత ఉంటుంది. ప్రైవేటు రంగాల్లో అవకాశాలు రావాలంటే ఇంగ్లీష్ రావాల్సిందే. విషయంపై అవగాహన ఉన్న... ఇంగ్లీష్ రాకపోవటంతో చాలా మందికి అవకాశాలు రావటం లేదు. ఈ నేపథ్యంలో ఇంటర్ స్థాయిలోనే ప్రాక్టికల్స్ దిశగా విద్యార్థులను అడుగులు వేసేలా ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. నూతన విధానం ప్రకారం ఇంటర్ ఇంగ్లీష్ సబ్జెక్టుకు ల్యాబ్ వర్క్ తప్పనిసరి కానున్నది. ఫలితంగా అన్ని కాలేజీల్లో ఆంగ్ల ల్యాబ్‌లు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే ఈ విధానం ఇంజినీరింగ్ కాలేజీల్లో అమలవుతోంది. ప్రయోగ పరీక్షల్లో భాగంగా తరగతి గదిలో విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడిస్తారు. ఈ ప్రాక్టికల్స్ లో ప్రధానంగా వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం వంటి భాషా నైపుణ్యాలను పెంచుకోనేలా సాధన చేయిస్తారు. మాట్లాడినవి రికార్డు చేయటం వంటివి చేస్తారు. భాషా సామర్థ్యాన్ని పరీక్షించుకునే అవకాశం ఉంటుంది

# సంక్షేమ పథకాలపైనే ఆశలు

అధిక ధరల ధాటికి ప్రజానీకం విలవిలలాడటం సహజం. కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలు ఎదుర్కొంటున్న దుస్థితి ఇది. అయితే, అధిక ధరల అంశంపై ఎన్నికల వేళ ప్రజానీకం ఎలా స్పందిస్తారన్నదే ఆసక్తిదాయకం. ఈ ఏడాది మే నెలలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు అధిక ధరల అంశం కూడా కారణమన్న సంగతి తెలిసిందే. గ్యాస్ సిలిండర్ ధర ఆ రాష్ట్ర ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపింది. ఇదొక్కటే కాదు, దేశ చరిత్రలో ఇటువంటి ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఉల్లిపాయ ధరలు చుక్కలు దాటడంతో 1998 ఎన్నికల్లో అప్పటి బిజెపి ప్రభుత్వం గద్దెదిగాల్సి వచ్చింది. తాజాగా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరుగుతుండటంతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న ద్రవ్యోల్బణం అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మిజోరంలలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా ద్రవ్యోల్బణం ఉంది. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలు కూడా దీనికి కారణం. సెప్టెంబరు నెల గణాంకాల ప్రకారం చత్తీస్‌గఢ్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 1.98 శాతంగా నమోదైంది. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ఇదే అత్యల్పం. మధ్యప్రదేశ్‌లో 3.67 శాతంగా తెలంగాణలో 5.97 శాతంగా, రాజస్థాన్‌లో 6.53 శాతంగా ద్రవ్యోల్బణం నమోదైంది. మిజోరం గణాంకాలు అందుబాటులో లేవు. ఇండియన్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) ఆధారిత గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం 5.02 శాతానికి తగ్గింది. ఇటీవల కాలంలో ఇలా ద్రవ్యోల్బణం తగ్గడం ఇది వరుసగా రెండవసారి. కొన్ని నెలల క్రితం వరకు చుక్కలు దాటి పరుగులు తీసిన ఆహార ధాన్యాల ధరలు కొద్ది మేరకు తగ్గుముఖం పట్టడం దీనికి ఒక కారణం. అయినా, ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ, రాజస్థాన్‌లలో ద్రవ్యోల్బణం దేశవ్యాప్త సగటుకన్నా ఎక్కువగానే నమోదుకావడం గమనార్హం.వినియోగ విధానాలను బట్టి ద్రవ్యోల్బణం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా నమోదవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, సరుకుల సరఫరా, డిమాండ్, మౌలిక సదుపాయాలు తదితర అంశాలు కూడా దీనిలో కీలకం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తక్కువ ధరకు సరుకులు సరఫరా చేసే రాష్ట్రాల్లోనూ ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదు అవుతుంది. ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అధిక సబ్సిడీలను ఇస్తే ప్రజలకు ఆ మేరకు ఉపశమనం లభిస్తుంది. అందువల్ల ఆ రాష్ట్రంలో ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదవుతుంది.

అధిక సబ్సిడీలు ఇచ్చే రాష్ట్రాల్లో తక్కువ ద్రవ్యోల్బణం తక్కువగా ఉండటానికి ఇదే కారణం. పెట్రోలియం ఉత్పత్తులపై అధిక పన్నులు విధించే రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంటుంది. సరుకుల రవాణాతోపాటు, ప్రజా రవాణా వ్యవస్థ కూడా పెట్రో ధరలతో ముడిపడి ఉండటమే దీనికి కారణం.తాజాగా ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లోనే అధిక ద్రవ్యోల్బణం నమోదైంది. రాజస్థాన్‌లో 6.53 శాతం, తెలంగాణలో 5.97 శాతంగా సెప్టెంబరు నెలలో ద్రవ్యోల్బణం ఉంది. ఈ రెండు రాష్ట్రాల ఆదాయంలో వ్యవసాయ ఉత్పత్తులే కీలకం కావడం గమనార్హం. అయినప్పటికీ పప్పు ధాన్యాలను ఇతర రాష్ట్రాల నుండి అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రెండు రాష్ట్రాల్లోనూ నెలకొంది. దీనితో పాటు పెట్రో ఉత్పత్తులపై ఈ రెండు రాష్ట్రాలు అధిక పన్నులు వసూలు చేయడంతో రవాణా భారంగా మారింది. ఫలితంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది.కులం, మతం, అధికార పార్టీపై వ్యతిరేకత, నగదు పంపిణీ వంటి అంశాలు కూడా ఓటర్లను ప్రభావితం చేస్తున్నప్పటికీ అధిక ధరల ప్రభావం కూడా ఎన్నికల ఫలితాలపై గణనీయంగా ఉంటోంది. దీనిని దృష్టిలో ఉంచుకునే కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు నెలవారి ఆర్థిక సాయం వంటి పథకాలను ప్రకటించింది. ఎన్నికల్లో ఆ పార్టీ సాధించిన విజయం వెనుక ఈ పథకాల ప్రభావం గణనీయంగా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే తాజాగా జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ బరిలో ఉన్న పార్టీలు పోటాపోటీగా పథకాలను ప్రకటిస్తున్నాయి. ఓటర్లు ఎటువైపు మొగ్గుతారో వేచి చూడాల్సి ఉంది. నెలకొంది. దీనితో పాటు పెట్రో ఉత్పత్తులపై ఈ రెండు రాష్ట్రాలు అధిక పన్నులు వసూలు చేయడంతో రవాణా భారంగా మారింది. ఫలితంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది.

# వ్యూహాలు మారుస్తున్న గులాబీ బాస్

హైదరాబాద్, అక్టోబరు 27,:కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం.. తెలంగాణలో ఆ పార్టీ ఊపునకు ఓ కారణమైంది. కొద్ది రోజుల్లోనే చేరికలు పెరిగి 'హస్తం' పార్టీకి మంచి మైలేజ్ వచ్చింది. కర్ణాటక ఫలితాల వరకూ బీజేపీయే తమ టార్గెట్ అన్న బీఆర్ఎస్‌కు ఆ తర్వాత నుంచి కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థిగా మారింది. సీఎం మొదలు మంత్రులు, గులాబీ నేతల వరకు అందరికీ ఆ పార్టీనే టార్గెట్‌గా మారింది. కాంగ్రెస్ సిక్స్ గ్యారంటీస్ ప్రకటన తర్వాత ఆ గుబులు మరింతగా పెరిగింది. ఇటీవల స్వయంగా మంత్రి కేటీఆర్ కూడా 'మా ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్సే' అని స్పష్టం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో విచ్ఛిన్న రాజకీయాలు చేస్తున్నదని, ప్రధాని మోడీ అసమర్థుడని, ప్రభుత్వరంగ సంస్థల్ని ప్రైవేటుపరం చేస్తూ దేశ సంపదను అదానీ లాంటి సన్నిహితులకు కట్టబెడుతున్నా రంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ వైఖరిలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాత మార్పు వచ్చింది. మోడీ ప్లస్ అదానీ కలిసి మోదానీ అని కేటీఆర్ వ్యాఖ్యలు చేసినా ఇప్పుడు బీజేపీ పట్ల 'లైట్ తీసుకో' అనే పాలసీ అమలవుతున్నది. ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్లో బీజేపీ



ప్రభావం చూపే రాజకీయ ప్రత్యర్థి అనే అభిప్రాయం బీఆర్ఎస్ నేతల్లోనూ లేదు. ఆ పార్టీ అభ్యర్థులు బరిలో ఉన్నా విజయావకాశాలను ప్రభావితం చేసేంత ప్రమాదమేమీ లేదనే భావనతో నేతలు ఉన్నారు.సోనియా ప్రకటించిన సిక్స్ గ్యారంటీస్ ప్రజల్లో విస్తృతంగా వెళ్లాయని, కొత్త కాన్ఫిడెన్సు కలిగించిందని రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉన్నారు. ప్రజల్లో జనరల్‌గానే ఓపెన్ టాక్ జరుగుతున్నదని, ఇది పబ్లిక్ మూడ్‌గా ఎస్టాబ్లిష్ అయిందని, తమ పార్టీ గెలుపునకు ఇవి తారకమంత్రాలుగా పని చేస్తాయన్నది వారి విశ్వాసం. రాహుల్‌గాంధీ ఇటీవల మూడు రోజుల పాటు రాష్ట్రంలో నిర్వహించిన బస్సు యాత్రలోనూ ఈ గ్యారంటీస్ గురించే ప్రజలకు వివరించారు. ఇవి ఎంత లోతుగా ప్రజల్లోకి వెళ్తే అంత ఫలితం వస్తుందనేది కాంగ్రెస్ అభిప్రాయం. దీనికి బలం చేకూర్చే విధంగా కర్ణాటకలో ఇచ్చిన ఫైవ్ గ్యారంటీస్ అమలును జనానికి అర్థం చేయిస్తున్నారుకాంగ్రెస్‌కు కౌంటర్ ఇవ్వకపోతే గ్రౌండ్‌లో పార్టీ దెబ్బతింటుందన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ కౌంటర్ స్ట్రాటెజీ అమలు చేస్తున్నది. 'వారెంటీ లేని పార్టీ ఇచ్చే గ్యారంటీలకు విలువేముంది.. 50 ఏండ్లు రాష్ట్రాన్ని పాలించిన ఆ పార్టీ చిత్తశుద్ధి ప్రజలకు తెలియదా.. ఇంతకాలం ఇలాంటి హామీలు ఎందుకు అమలు చేయలేదు.. మూడు గంటల కరెంటు చాలు అన్న వాళ్లను గెలిపిస్తే రాష్ట్ర ప్రగతి గాడి తప్పుతుంది.. పదేళ్ల పాలనలో కేసీఆర్ మార్గదర్శకత్వంలో అన్ని సెక్షన్ల ప్రజలకు సంక్షేమం అందుతున్నది'.. అనే అంశాలను గులాబీ నేతలు ప్రస్తావిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చే గ్యారంటీలు అమలు కావు అనడానికి ఇప్పుడు ఆ రాష్ట్రంలో విద్యుత్ కోతలే నిదర్శనమంటూ తాజా పరిస్థితిని స్టేట్‌మెంట్లు, వీడియో రూపంలో సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నది. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో వివిధ కారణాలతో నెలకొన్న యాంటీ ఇన్‌కంబెన్సీ ఏం ముప్పు తెస్తుందోనని బీఆర్ఎస్ గుబులు పడుతున్నది. అనివార్యంగా అది కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్‌గా మారుతుందేమోననే అనుమానిస్తున్నది. ఏ పరిస్థితినీ చేజార్చుకోవద్దని భావిస్తున్నది. సొంత పార్టీ బలపడాలంటే ప్రత్యర్థి పార్టీని బలహీనం చేసే పాలసీని ఎంచుకున్నది. బీజేపీకి ఎలాగూ రాష్ట్రంలో రాజకీయంగా పోటీ ఇచ్చేంత సామర్థ్యం లేదన్న అంచనాతో కాంగ్రెస్‌ను తక్కువ అంచనా వేయొద్దని బీఆర్ఎస్ భావిస్తున్నది. గతంలో వంద జాకీలు పెట్టినా లేవదు.. ముసలి పార్టు.. అది కాంగ్రెస్ కాదు.. స్కాంగ్రెస్.. ఇలా అనేక కామెంట్లతో పాటు రాష్ట్ర పార్టీ హెడ్‌గా ఉన్న రేవంత్‌రెడ్డినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నది. ఓటుకు నోటులో అడ్డంగా దొరికిన దొంగ.. ఇప్పుడు టికెట్లను అమ్ముకునేవాడు రేపు అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నే అమ్మేస్తాడు.. ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న వ్యక్తి చివరకు బీజేపీలోకే వెళ్తాడు.. ఇలాంటి కామెంట్లనూ గులాబీ నేతలు ఎంచుకున్నారు. కాంగ్రెస్‌ను ఎంతగా బద్నాం చేయగలిగితే ప్రత్యర్థిగా దాని స్థానాన్ని అంతగా వీక్ చేయొచ్చన్నది గులాబీ పార్టీ వ్యూహం.అధికారంలోకి రాకుండా కాంగ్రెస్‌ను నిలువరించాలన్నది బీఆర్ఎస్ వ్యూహమైతే.. మూడోసారి పవర్‌లోకి రాకుండా కల్వకుంట్ల ఫ్యామిలీని ఇంటికి సాగనంపాలన్నది హస్తం పార్టీ ఆలోచన. ఎన్నికల సర్వే (ఒపీనియన్ పోల్) అంచనా ఫలితాల్లోనూ ఇవి పోటీ పడుతున్నాయి. ప్రజల మైండ్‌ను సెట్ చేయడంలో ఈ ఫలితాలు ప్రభావం చూపుతాయన్న ఉద్దేశంతో రకరకాల ప్రైవేటు సంస్థలను లోపాయకారీగా వాడుకుంటున్నాయి. ఈ రెండు పార్టీల వ్యూహ ప్రతివ్యూహాల్లో ఎవరిది పైచేయి అవుతుంది.. మూడో పార్టీగా ఎన్నికల బరిలో ఉన్న బీజేపీ ఏ మేరకు ఓట్లు చీలుస్తుంది.. అది ఏ పార్టీకి చేటు తెస్తుంది.. ఏ పార్టీకి లబ్ధి చేకూరుస్తుంది.. అన్నది రానున్న కాలంలో తేలనున్నది.

## ఎయిర్ పోర్టులో రోబో సేవలు

హైదరాబాద్, అక్టోబరు 27, : భారత దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విమానాశ్రయంలో ఒకటైన శంషాబాద్ విమానాశ్రయంలో ఇకపై రోబోల సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రయాణికులు విమానాశ్రయంలోకి అడుగు పెట్టినప్పటి నుండి విమానం ఎక్కేంత వరకు ప్రయాణికులకు అవసరమైన అన్ని రకాల సేవలను రోబోలే అందించనున్నాయి.ఈ మేరకు జీఎమ్ఆర్ సంస్థ కీలక నిర్ణయాలు తీసుకుంది.ప్రయాణికులకు రోబో సేవలు అందించడంతో పాటు పరిశుభ్రతను మరింత మెరుగు పరిచేందుకు విమానాశ్రయంలో రోబోటిక్ యంత్రాలు,పరికరాలు అందుబాటులోకి తెచ్చేందుకు సంస్థ సన్నాహాలు చేస్తుంది.వచ్చే ఏడాది జూన్ లోపు రోబో సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో భాగంగా 6 నెలల క్రితం జీఎమ్ఆర్ గ్రూప్ " ఇన్నోవెక్స్ " పేరుతో విమానాశ్రయంలో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం రోబోటిక్ సేవలకు సాంకేతికతను అభివృద్ధి చేసేందుకు ఇన్నోవెక్స్ కేంద్రం కసరత్తు చేస్తుంది.ఇందుకోసం ఇన్నోవెక్స్ ఇప్పటికే ఐఐటీ బాంబే తో ఎంఓయు చేసుకున్న సంగతి తెలిసిందే.ఇక అదే సమయంలో రోబోటిక్ ఉత్పత్తులను తయారు చేసే కంపెనీలను కూడా జీఎమ్అర్ సంస్థ ప్రోత్సహిస్తుంది అని తెలిపింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది జూన్ నెలలో శంషాబాద్ విమానాశ్రయంలో రోబో సేవలు రానున్నాయని సిబ్బంది తెలిపారు.ఈ సర్వీస్ కోసం ఇప్పటికే రోబోటిక్ లాబొరేటరీని అందుబాటులోకి తెచ్చిన సంస్థ స్టార్టప్ కంపెనీలు తయారు చేస్తున్న ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ వాటికి మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది.ప్యాసింజర్ సేవలతో పాటు పర్యావరణాన్ని శుభ్రపరిచే విషయంలోనూ రోబోటిక్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని జీఎమ్అర్ సంస్థ భావిస్తుంది.ఇందుకోసం విమానాశ్రయం చుట్టూరా ఉన్న కాలుష్యాన్ని సున్నా శాతానికి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.రోబో సేవలు అందించడంతో ప్రయాణికుల సమయం ఆదా అవ్వడంతో పాటు ప్రయాణికుల పని మరింత సులభం అవుతుంది అంటున్నారు అధికారాలు.కాగా ఇప్పటికే డిల్లీ,బెంగళూర్,అంతర్జాతీయ విమానాశ్రయలలో కృత్రిమమేథతో పని చేసే రోబోలు వాడుకులో ఉన్న సంగతి తెలిసిందే.అయితే ఆ రోబోలు ప్రయాణికులకు విమాన రాకపోకల సమయాలను తెలియజేస్తుంది.అయితే ఢిల్లీ,బెంగళూరు లో లాగా కేవలం కొన్ని పనులు చేసే రోబోల మాదిరిగా కాకుండా అన్నీ రకాల సేవలు అందించే రోబోటిక్ యంత్రాలను,పరికరాలను అందుబాటులోకి తెచ్చేందుకు సంస్థ అడుగులు ముందుకు వేస్తుంది.

## సెంటి మెంట్ కాకుండా.. అభివృద్ధే అజెండా

హైదరాబాద్, అక్టోబరు 27, :లంగాణ రాజకీయం అంటే టీఆర్ఎస్.. టీఆర్ఎస్ అంటే కేసీఆర్. కేసీఆర్ పేరు చెప్పినా.. టీఆర్ఎస్ ను గుర్తు చేసుకున్నా అందరికీ గుర్తొచ్చేది తెలంగాణనే. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాజకీయంగా తిరుగులేని స్థానం ఇచ్చింది తెలంగాణ. ఇక్కడ తెలంగాణ ప్రాంతం కాదు. ఉద్యమం. తెలంగాణ ఉద్యమం.ప్రజల్లో తెలంగాణపై ఉన్న ప్రేమను ఉద్యమంగా మార్చడం.. ఆ ఉద్యమానికి నేతృత్వం వహించడం వల్ల కేసీఆర్‌కు రాజకీయంగా బాహుబలిలాగా ఎదిగారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా ఆయనకు తెలంగాణ ఉద్యమమే అండగా నిలిచింది. కానీ ఈ సారి ఎన్నికల్లో ఈ తెలంగాణ ఉద్యమాన్ని ఆయన పక్కన పెట్టి అభివృద్ధి ఆయుధంతో బరిలోకి దిగారు. కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజల ఇంటి పార్టీగా మార్చారు. జాతీయ పార్టీలన్నీ దండగ.. తెలంగాణ మన ఇంటి పార్టీ .. వేరే పార్టీల మాయలో పడవద్దని కేసీఆర్ చెప్పే మాటలకు ప్రజలు ఎంతో ఆకర్షితులయ్యారు. మన పార్టీ అనే భావన.. సెంటిమెంట్ టీఆర్ఎస్‌కు రక్షణ కవచంగా ఉండేది. ఉద్యమ సమయంలో ఇతర పార్టీలన్నింటినీ వేరే ప్రాంత పార్టీలు అన్న ముద్ర పడేలా చేయడంలో సక్సెస్ అయ్యారు. స్వయం పాలన భావజాలంతో ఏర్పడిన పార్టీతో కేసీఆర్ తాను అనుకున్నది సాధించారు. కానీ పదేళ్ల తర్వాత పార్టీ పేరు మార్చడం ద్వారా కేసీఆర్ .. తెలంగాణ సెంటిమెంట్ ను వదిలేశారన్న అభిప్రాయం కలిగేలా చేశారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చడం.. తెలంగాణ స్థానంలో భారత్ ను చేర్చడంతో విపక్ష పార్టీలు మొదట్లోనే విమర్శలు చేశాయి. కేసీఆర్‌కు తెలంగాణతో పేగుబంధం లేదని.. ఇప్పుడు పేరు బంధం కూడా తొలగించుకున్నారని రేవంత్ గతంలో విమర్శించారు. బండి సంజయ్.. తెలంగాణ అనే పదంతో రుణం తీర్చేసుకున్నారని అన్నారు. ప్రజల్లో కూ? విస్తృత చర్చ జరగింది. దీంతో కేసీఆర్ పార్టీ పేరును భారత్ రాష్ట్ర సమితి అనే అంశానికి పెద్దగా ప్రచారం రాకుండా జాగ్రత్త పడ్డారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లడం తగ్గించారు. కొంత కాలం మహారాష్ట్రపైనే దృష్టి పెట్టారు. ఇటీవలి కాలంలో మహారాష్ట్ర వైపు కూడా వెళ్లడం లేదు. అయినా పోటీ పడుతోంది టీఆర్ఎస్ కాదు.. బీఆర్ఎస్ అనే భావన ప్రజల్లో పెంచేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పుడు బీఆర్ఎస్ కాదు.. టీఆర్ఎస్ ద్వారానే పోటీ అన్న అభిప్రాయాన్ని కల్పించడానికి కేసీఆర్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అందుకే ఇతర రాష్ట్రాల ఎన్నికల గురించి ఆలోచించడం లేదు. మూడోసారి తెలంగాణలో గెలిస్తే ... వచ్చే ఇమేజ్ తో దేశంలో కీలక పాత్ర పోషించవచ్చని నమ్ముతున్నారు. కేసీఆర్ రాజకీయ ప్రస్థానం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. రాజకీయాల్లో ఆయన వ్యూహాలు ... ఆయన అడుగులు... ఎవరూ ఊహించని విధంగా ఉంటాయి. తన మాటలే మంత్రంగా ఆయన చేసే రాజకీయాలు తెలంగాణ ప్రజల్ని కట్టి పడేస్తాయి. అయితే ఆయన బలం అంతా తెలంగాణ సెంటిమెంట్ లోనే ఉంది. గత రెండు ఎన్నికల్లో ఆయన ప్రసంగాలు ఎక్కడ మాట్లాడినా ప్రజలు ఎంతో ఆసక్తి చూపించేవారు. ఈ సారి కేసీఆర్ పూర్తిగా అభివృద్ధి రాజకీయాలు చేస్తున్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందిందని ప్రజలకు గట్టిగా చెప్పాలనుకుంటున్నారు. కేసీఆర్ తనకు.. తన పార్టీకి ఇప్పటి వరకూ అండగా ఉన్న కవచకుండలం లాంటి సెంటిమెంట్ ను వదిలేసి ఎన్నికల్లో పోరాడుతున్నారు. ఫలితాన్ని బట్టి.. .. చరిత్రలో కేసీఆర్ పేరు ఎలా ఉంటుందన్నది స్పష్టత వస్తుంది.

## యువకులకు స్పెషల్ దావత్‌లు

హైదరాబాద్, అక్టోబరు 27, :దసరా పండుగ అంటే తెలంగాణలో ధూంధాంగా ఉంటుంది. అయితే ఈసారి దసరా పండగకు ఓట్ల పండగ తోడవడంతో ఈ రెండింటి ఎఫెక్ట్ తో ఫెస్టివల్ సెలబ్రేషన్స్ ఓ రేంజ్ కు చేరుకున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎన్నికల్లో పోటీ చేస్తామనుకున్న రాజకీయ నేతలు దసరా పండగను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలకు పదును పెట్టారు. కొన్ని చోట్ల ఇంటిల్లిపాదికి సరిపోయే దసరా పండుగ ఖర్చులు తామే భరిస్తామని తమ అనుచరుల ద్వారా సమాచారం చేరవేసిన నాయకులు.. ఇచ్చిన మాట ప్రకారం యాటకూర, లిక్కర్ పంపిణి చేసి ప్రజలను చిల్ చేసేశారు. పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ముక్క, చుక్క దావత్ లతో అదరగొట్టేశారు. జనాలు సైతం ఫ్రీగా వచ్చిన మందు, మటన్ తో దసరా సరదా తీరిందనే రేంజ్ లో ఎంజాయ్ చేసేశారనే టాక్ వినిపిస్తోంది.అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రతి పండగను లీడర్లు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. మొన్నటి వినాయక చవితి నుంచే తాయిలాలు షురూ చేసిన నాయకులు. వాటిని కంటిన్యూ చేస్తున్నారు. వినాయకచవితి ఉత్సవాలకు భారీగా విరాళాలు ఇచ్చిన నేతలు.. దసరాకు మాత్రం పెగ్గులతో ముంచెత్తారు. ముఖ్యంగా చదువులు, ఉద్యోగం, ఉపాధి నిమిత్తం గ్రామాలకు దూరంగా ఉంటున్న యువకులపై ఈసారి ఫోకస్ పెట్టారు. వారంతా పండగ కోసం గ్రామాలకు రావడంతో ఇప్పుడే వారిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. యువకుల కోసం స్పెషల్ అరేంజ్మెంట్స్ చేయించినట్లు ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో తమపై వస్తున్న వ్యతిరేకతను తగ్గించుకునేందుకు యువతను మచ్చిక చేసుకునేందుకు భారీగా ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఖరీదైన బ్రాండ్ల మందుతో పాటు తిన్నంత యాట కూరను పంపిణీ చేసి వారిని మభ్యపెట్టే ప్రయత్నాలు జోరుగా సాగాయనే చర్చ రాజకీయవర్గాల్లో గుప్పుమంటోంది.జనాన్ని తమవైపు తిప్పుకునేందుకు దసరా పండగను మంచి అవకాశంగా భావించిన నేతలు.. ఫ్రీ ప్లాన్డ్ గా వ్యవహరించారనే చర్చ జరుగుతోంది. ముందుగానే లిక్కర్ లోడ్ లను యాటల కోసం గొర్రెలు, మేకలు, కోళ్లకు అడ్వాన్సులు చెల్లించిన నేతలు.. వాటిని పండగ నాడు తమ ముఖ్య అనుచరుల ద్వారా ప్రజలకు అందజేసినట్లు తెలుస్తోంది. అయితే కొన్ని చోట్ల పండగ ఏర్పాట్లపై ఎన్నికల కోడ్ ఆటంకంగా మారిందనే అభిప్రాయాలు వినిపించాయి. ఎన్నికల కోడ్ తో బెల్ట్ షాప్ లు అందుబాటులో లేకపోవడంతో కొన్నిచోట్ల ఆశించినంత మద్యం దక్కలేదనే విమర్శలు కూడా వినిపించాయి. మొత్తంగా దసరా పండగ నేతల చేతి చమురు వదిలించగా.. సామాన్య ప్రజలకు మాత్రం సరదా తీర్చిందనే వాదన వినిపిస్తోంది. ఖర్చు తడిసి మోపెడు అవుతున్నా గెలుపు కోసం వెనుకాడని నేతల ఆశలు నెరవేరుతాయా లేక అడియాశలు అవుతాయా అనేది డిసెంబర్ 3న తేలనుంది

## పొత్తులు- సీట్లు కసరత్తు



హైదరాబాద్, అక్టోబరు 27, :తెలంగాణలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఓ వైపు అభ్యర్థుల జాబితాలు రిలీజ్ చేస్తూనే..కలిసి వచ్చే వారితో పొత్తుల కోసం ప్రయత్నిస్తున్నాయి ప్రధాన పార్టీలు. ఈ క్రమంలోనే.. ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉన్న బీజేపీ, జనసేన.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ దగ్గరయ్యాయి. కలిసి పోటీ చేయాలని రెండు పార్టీలు నిర్ణయించుకున్నాయి. నిన్న ఢిల్లీ వేదికగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ భేటీ అయ్యారు. తెలంగాణలో బీజేపీ-జనసేన పొత్తు, సీట్ల సర్దుబాటుపై అమిత్ షాతో చర్చించారు. పవన్ కల్యాణ్ వెంట తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి, జనసేన ఖంఅ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఉన్నారు. ఇప్పటికే.. కిషన్‌రెడ్డి, లక్ష్మణ్.. పవన్ కల్యాణ్‌ను కలిసి తెలంగాణలో బీజేపీకి మద్దతివ్వాలని కోరారు.బీజేపీ-జనసేన పార్టీ కలిసి పోటీ చేయాలని ఓ నిర్ణయానికి రావడంతో సీట్ల సర్దుబాటుపై ఇవాళ హైదరాబాద్‌లో ఇరుపార్టీల నేతలు సమావేశమై చర్చించే అవకాశం ఉంది. ఈ లోపు సీట్ల సర్దుబాటుపై ఒక అవగాహనకు రావాలని వారికి అమిత్‌షా సూచించినట్లు తెలుస్తోంది. పార్టీలో చర్చించుకొని ఎవరెక్కడ పోటీ చేయాలనుకుంటున్న దానిపై రేపు అమిత్‌షా భేటీలో పార్టీ నేతలు స్పష్టం చేయనున్నారు.తెలంగాణ ఎన్నికల్లో జనసేన గ్రేటర్ హైదరాబాద్, ఆంధ్రా సరిహద్దు నియోజకవర్గాలపై దృష్టి సారించింది. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రధానంగా కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, ఎల్బీనగర్, ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్లగొండజిల్లాలో సీట్లు అడుగుతోంది జనసేన పార్టీ. మొత్తం 32 సీట్లు కావాలని కోరుతోంది. కనీసం 20 సీట్లకు పట్టుబట్టే అవకాశం ఉంది. అయితే ఆయా నియోజకవర్గాల్లో ఇరుపార్టీల ప్రాబల్యం ఆధారంగా కొన్ని సీట్లు కేటాయిస్తామని బీజేపీ చెబుతోంది. జనసేన అడుగుతున్న 32 సీట్లలో ఇప్పటికే 10 మంది అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. మొత్తానికి జనసేన ఎన్ని సీట్లు అడిగినా..బీజేపీ ఐదారు సీట్లకు మించి వదిలేందుకు సుముఖంగా లేదని తెలుస్తోంది.తెలంగాణలో జనసేన పార్టీ బలంగా ఉన్న స్థానాల్లో పవన్ కల్యాణ్ వారాహి యాత్ర చేపట్టనున్నారు. గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, నల్గొండ జిల్లాల్లో యాత్ర కొనసాగుతుందని ఆ పార్టీ తెలంగాణ నేతలు తెలిపారు. పార్టీ క్యాడర్ బలంగా ఉన్న 32 నియోజకవర్గాల మీదుగా వారాహి యాత్ర కొనసాగుతుందన్నారు.

## హై ప్రొఫైల్ నియోజకవర్గాలుగా గజ్వేల్, కామారెడ్డి







హైదరాబాద్, అక్టోబరు 27, :తెలంగాణ కాంగ్రెస్ అగ్రనేతలు బీఆర్ఎస్ అగ్రనేతలపై పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లపై రేవంత్, ఉత్తమ్, కోమటిరెడ్డిలను నిలబెట్టాలని ఆలోచన చేస్తున్నట్లుగా చెబుతున్నారు. రెండో జాబితాలో ఇదే హైలెట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారు. గజ్వేల్‌లో ఆయనపై బీజేపీ తరపున ఈటల పోటీ చేస్తున్నారు. కామారెడ్డిలో రేవంత్ రెడ్డిని నిలబెట్టాలనే ఆలోచన కాంగ్రెస్ హైకమాండ్ చేస్తోంది. కామారెడ్డిలో పోటీకి రేవంత్ రెడ్డి సై అన్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కామారెడ్డి ఎవరికీ కంచుకోట కాదు. ఎప్పుడూ ఏకపక్ష ఎన్నికలు జరగలేదు. తెలంగాణ ఉద్యమం హైలో ఉన్నప్పుడు కూడా గట్టి పోటలే జరిగాయి. గంపా గోవర్ధన్ 2009లో టిడిపి పక్షాన గెలిచినా, ఆ తర్వాత పార్టీకి రాజీనామా చేసి ,టిఆర్ఎస్ లో చేరి తిరిగి ఉప ఎన్నికలో విజయం సాధించారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గంప గోవర్ధన్ కేవలం నాలుగు వేల ఓట్ల తేడాతోనే విజయం సాధించారు. గత రెండు ఎన్నికల్లో తెలంగాణ సెంటివెంట్ ఎక్కువగా ఉన్నప్పటికీ.. తక్కువ ఓట్లతోనే గంప గోవర్ధన్ బయటపడ్డారు. ఈ సారి రేవంత్ రెడ్డి బరిలోకి దిగితే.. పరిస్థితి వేరుగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం అంచనా వేస్తోంది. కేటీఆర్, హరీశ్‌లకు గట్టి పోటీనిచ్చేందుకు సీనియర్లను రంగంలోకి దింపాలనే చర్చ కాంగ్రెస్ ఎన్నికల కమిటీలో జరిగిందని తెలుస్తోంది. సీఎం కేసీఆర్‌కు వారసుడిగా ఎన్నికల బరిలో ఉన్న మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మరో మంత్రి హరీశ్‌రావుపై ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పోటీ చేసేలా.. టికెట్లను ఖరారు చేయాలని ఆలోచిస్తున్నారు. రేవంత్ రెడ్డి పోటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉత్తమ్, కోమటిరెడ్డిలు హైకమాండ్ కు ఏం చెప్పారన్నదానిపై స్పష్టత లేదు. హైకమాండ్ ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తానని కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. మరో వైపు పార్టీలో మరోసారి చేరబోతున్న రాజగోపాల్ రెడ్డి గజ్వేల్ లో కేసీఆర్ పై పోటీ చేయడానికి సిద్ధమని ప్రకటించారు. ఆయన కావాలని అన్నారో.. కాంగ్రెస్ హైకమాండ్ కు అలాంటి ఆలోచన ఉందో స్పష్టత లేదు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఎప్పుడూ సేఫ్ గేమ్ ఆడతారు. కానీ.. తప్పించుకోలేని పరిస్థితిని హైకమాండ్ సృష్టిస్తోందని అంటున్నారు. ఓ రకంగా మగ్గురు అగ్రనేతలకు అగ్నిపరీక్షే. అగ్రనేతలపై అగ్రనేతలు పోటీ పడితే.. ముఖాముఖి తేల్చుకున్నట్లు అవుతుంది. ఆ నియోజకవర్గాలు అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. అక్కడి పోరాటం రాష్ట్ర స్థాయి ఎన్నికలపై కూడా ప్రభావం చూపుతుంది. అందుకే... తెలంగాణ ఎన్నికల్లో పోటీ పడేవారి కాంబినేషన్లు సంచలనం సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి

## మహేష్ తో జాగ్రత్తగా ఉండాల్సిందే..



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో గుంటూరు కారం మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న ఈ సినిమాని సంక్రాంతికి రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. ఈ కారణంగా షూటింగ్ వేగంగా ఫినిష్ చేసే పనిలో చిత్ర యూనిట్ ఉంది. బ్యాక్ టూ బ్యాక్ షెడ్యూల్స్ చేస్తూ షూటింగ్ ఫినిష్ చేయడానికి రెడీ అయ్యారు. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్ గా మనోజ్ పరమహంస వర్క్ చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుంటూరు కారం సినిమాకి సంబందించిన ఇంటరెస్టింగ్ విషయాలని ఆయన షేర్ చేసుకున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబుకి 24 క్రాఫ్ట్స్ మీద పూర్తిగా అవగాహన ఉందని మనోజ్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. అలాగే సినిమాటోగ్రఫీ మీద మహేష్ కి చాలా నాలెడ్జ్ ఉందని లైటింగ్ నుంచి ఫ్రేమ్స్ వరకు ప్రతి ఒక్కటి అతనికి తెలుసని అన్నారు. చిన్న లైటింగ్ తేడా వచ్చిన కూడా మహేష్ బాబు కనిపెట్టేస్తాడని, ఆ విషయంలో చాలా పెర్ఫెక్ట్ గా ఉంటారని మనోజ్ చెప్పడం విశేషం. మిగిలిన హీరోలు సినిమాటోగ్రఫీ అంతగా పట్టించుకోరు. కాని మహేష్ బాబు మాత్రం చాలా అబ్జర్వేషన్ తో ఉంటారు. షూటింగ్ సెట్ లో అతను చాలా విషయాలు చెబుతారు. ఏ సీన్, సిచువేషన్ కి ఎలాంటి షాట్ బాగుంటుంది అనేది కూడా మహేష్ కి భాగా తెలుసు. అలా ఎందుకు పెట్టాలి అనేది కూడా చాలా క్లారిటీతో చెబుతారు. నాకు అతనితో వర్క్ చేయడం చాలా చాలెంజింగ్, అతని ఆలోచనల కంటే బెటర్ అవుట్ పుట్ ఇవ్వడం కోసం నేను ట్రై చేస్తూ ఉంటా అంటూ మనోజ్ పరమహంస చెప్పుకొచ్చారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజంగా విజువలైజేషన్ పరంగా కూడా అంత పెర్ఫెక్ట్ గా ఉంటారు కాబట్టి స్క్రీన్ పై మహేష్ బాబు అద్భుతంగా కనిపిస్తాడనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఎంత అవగాహన ఉన్నవారిన ఒక్కసారి పొరపాట్లు చేస్తారని కొంతమంది నెటిజన్లు నెగిటివ్ గా కూడా కామెంట్స్ చేస్తుండటం విశేషం.

## విక్రమ్ "తంగలాన్" రిలీజ్ డేట్ పై నేడు క్లారిటీ!

కోలీవుడ్ స్టార్ నటుడు విక్రమ్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ పా రంజిత్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న యాక్షన్ డ్రామా తంగలాన్. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ఇప్పటికే ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా రిలీజ్ కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా రిలీజ్ డేట్ పై మేకర్స్ నేడు అధికారిక ప్రకటన చేయడం జరిగింది. నేడు సాయంత్రం 5:00 గంటలకి రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. ఇదే విషయాన్ని వెల్లడించడానికి సరికొత్త పోస్టర్ ను విడుదల చేసారు. ఈ చిత్రం కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా రూపొందించబడింది. మాళవిక మోహనన్ ఇందులో కథానాయిక గా నటిస్తుంది. నీలం ప్రొడక్షన్స్, స్టూడియో గ్రీన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో పార్వతి తిరువోతు, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు.




## ఓటిటిలో స్ట్రీమింగ్ కి వచ్చేసిన "పెదకాపు 1".!




టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల వెంకీ మామ తో చేసిన మాస్ హిట్ చిత్రం "నారప్ప" తర్వాత తాను చేసిన మరో ఇంట్రెస్టింగ్ అండ్ స్ట్రైట్ చిత్రం "పెదకాపు". కొత్త హీరో విరాట్ కర్ణ ని టాలీవుడ్ కి పరిచయం చేస్తూ చేసిన ఈ చిత్రం కంటెంట్ పర్వాలేదు అనిపించినప్పటికీ సినిమా మాత్రం అనుకున్న రేంజ్ సక్సెస్ కాలేదు. దీనితో పరాభవంగానే మిగిలిపోయిన ఈ చిత్రం బాక్సాఫీస్ పరంగా విఫలం మూవీ లవర్స్ లో అయితే సఫలం అయ్యింది. మరి ఈ చిత్రం అయితే ఇప్పుడు ఫైనల్ గా ఓటిటి లో వచ్చేసింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో వారు సొంతం చేసుకోగా అందులో ఈ చిత్రం ఈరోజు నుంచి స్ట్రీమింగ్ కి వచ్చేసింది. మరి అప్పుడు మిస్ అయ్యి ఓటిటిలో చూద్దాం అనుకునేవారు ఇప్పుడు ప్రైమ్ వీడియోలో చూడవచ్చు. ఇక ఈ చిత్రానికి మిక్కి జె మేయర్ సంగీతం అందించగా ద్వారకా క్రియేషన్స్ వారు నిర్మాణం వహించారు.

## గాయనితో భర్త విడాకులు కోరుకోవడం లేదా?



ప్రియాంక చోప్రా బంధువు, ప్రముఖ గాయకుడు జో జోనాస్ అతడి భార్య సోఫీ టర్నర్ తో బ్రేకప్ గురించి తెలిసిందే. అయితే ఇరువురు తమ పిల్లల సంరక్షణకు సంబధించి ఒక ఒప్పందానికి వచ్చిన కొద్ది రోజులకే, వారి విడాకుల ప్రక్రియలో అనూహ్య పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. జో జోనాస్ కొంత ఆలస్యంగా అయినా సోఫీ టర్నర్‌తో విడాకుల కేసును తిరస్కరించారని కూడా కథనాలొస్తున్నాయి. మయామిలో జో జోనాస్ విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే తన విడాకుల కేసును కొట్టివేయాలని జో నిర్ణయిం చుకున్నట్లు కనిపిస్తోంది అంటూ హాలీవుడ్ మీడియా తాజాగా కథనాలు వెలువరించింది. కోర్టు వ్యవస్థలో కాకుండా భార్యతో సమస్యలను సామరస్యంగా పరిష్క రించుకునే విధానాన్ని జో ఎంచు కున్నాడని తెలుస్తోంది. ఇటీవలి పరిణామాలు కేవలం పిల్లల కస్టడీ ఏర్పాట్లను పరిష్కరించడం కంటే నాలుగు రోజుల మధ్యవర్తిత్వ వ్యవధి కావాలని కోరుకున్నట్టు తెలిసింది. విడాకులతో సంబంధం ఉన్న పార్టీలు 'వివిధ ఒప్పందాల'కు అంగీకరించే దశకు చేరుకున్నాయని, చేతిలో ఉన్న అన్ని విషయాల కోసం ఒక సామరస్యపూర్వక పరిష్కారాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు కోర్టు పత్రాల్లో పేజీ 6లో పొందుపర్చిన విషయాలు వెల్లడిస్తున్నాయి. పిల్లల కస్టడీ ఒప్పందాన్ని బహిరంగపరచిన మరుసటి రోజు 'పేజ్ సిక్స్'కు అందించిన సంయుక్త ప్రకటనలో సోఫీ టర్నర్ - జోనాస్ తమ పిల్లలను సహ-తల్లిదండ్రులుగా కొనసాగడంలో తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. విజయవంతమైన మధ్యవర్తిత్వం తర్వాత, పిల్లల కోసం ఇరువురూ సమానంగా సమయాన్ని వెచ్చించేందుకు అంగీకరించినట్టు తెలిసింది. రెండు చోట్లా తమ ఇండ్లలో గొప్ప సహ-తల్లిదండ్రులుగా ఉండటానికి ఎదురుచూస్తున్నాము.. అని పేర్కొన్నట్టు తెలుస్తోంది. జో జోనాస్ ఇన్‌స్టాగ్రామ్‌లో దీనికి సంబంధించిన సత్ సందేశాన్ని కూడా ఇచ్చారు. నేను సరైన స్థలంలో ఉన్నాను.. సరైన సమయంలో.. సరైన పని చేస్తున్నాను! అని జో జోనాస్ ఇన్‌స్టాలో రాసాడు. నాలుగు సంవత్సరాల కాపురంలో ఈ జంటకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు . మూడేళ్ల విల్లా, 1 సంవత్సరం కిడ్ డెల్ఫిన్ ఈ దంపతులకు ఉన్నారు. జో జోనాస్ గత నెలలో మయామిలో విడాకుల కోసం దాఖలు చేశారు. సోఫీ టర్నర్ మీడియా ద్వారా దాని గురించి తెలుసుకున్నందుకు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. అయితే విడిపోవాలనుకున్న భర్తపై సోఫీ కోర్టుకెక్కింది. వారి కుమార్తెల కోసం "వెంటనే కాపురానికి తిరిగి రావాలని" దావా వేయడం ద్వారా ప్రతిస్పందించింది. కోర్టులో తాను కూడా విడాకుల పిటిషన్ వేసింది. అయితే ఇటీవలి పరిణామాలను బట్టి ఈ పిటిషన్ స్థితి అనిశ్చితంగా ఉంది.

## ఈవారం ఓటీటీ సరుకు.. ఫుల్ ఎంటర్టైన్మెంట్




ఓటీటీ ఛానల్స్ వచ్చిన తర్వాత థియేటర్స్ లో సినిమాలు చూసే వారి సంఖ్య చాలా వరకు తగ్గింది. సూపర్ హిట్ టాక్ వస్తేనే థియేటర్స్ కి వెళ్లి సినిమా చూస్తున్నారు. లేదంటే ఒటీటీలో రిలీజ్ అయిన తర్వాత ఆ మూవీస్ ని ఇంట్లో కూర్చొని ఫ్యామిలీతో కలిసి చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఇంట్లో ఒటీటీ ఛానల్స్ లో వచ్చే సినిమాలు, వెబ్ సిరీస్ ల కారణంగా టీవీ సీరియల్స్ కి కూడా వ్యూయర్ షిప్ తగ్గిపోయింది. ప్రతి వారం ఒటీటీ ఛానల్స్ లో కొత్త సినిమాలు, అలాగే వెబ్ సిరీస్ లు డిఫరెంట్ లాంగ్వేజ్ ల నుంచి రిలీజ్ అవుతున్నాయి. ఈ మధ్య కాలంలో పాన్ ఇండియా బ్రాండ్ వేసి అన్ని సినిమాలు నాలుగు, ఐదు భాషలలో డబ్బింగ్ చేసి ఒటీటీలలో వదులుతున్నారు. అలాగే వెబ్ సిరీస్ లు కూడా మల్టీ లింగ్వల్ గానే వస్తున్నాయి. డిజిటల్ స్ట్రీమింగ్ కంపెనీలో ఆడియన్స్ కోసం ఈ పద్ధతి ఫాలో అవుతున్నాయి. అందుకే ఇతర భాషలలో తెరకెక్కిన సినిమాలు, వెబ్ సిరీస్ లు తెలుగులో వస్తున్నాయి. ఈ వారం ఒటీటీలో రిలీజ్ అయ్యే సినిమాలు, వెబ్ సిరీస్ ల సంగతి చూసుకుంటే కార్తీక్ రత్నం హీరోగా, రవితేజ నిర్మించిన చాంగురే బంగారు రాజా మూవీ ఈటీవీ విన్ లో అక్టోబర్ 27 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. నయనతార, జయం రవి కాంబోలో తెరకెక్కిన ఇరైవన్ నెట్ ఫ్లిక్స్ లో ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది. లారెన్స్, కంగనా కాంబోలో తెరకెక్కిన చంద్రముఖి 2 కూడా నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ అయ్యింది. హాలీవుడ్ మూవీ పెయిన్ హజ్లర్స్ 27 నుంచి సందడి చేయనుంది. అమెజాన్ ప్రైమ్ లో ఆస్పిరెంట్స్ హిందీ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ లోకి వచ్చింది. అలాగే హాలీవుడ్ నుంచి ట్రాన్స్ ఫార్మర్స్ కూడా రిలీజ్ అయ్యింది. కాన్ సీక్రేషన్ అనే హాలీవుడ్ మూవీ 27న రిలీజ్ కాబోతోంది. ఆహాలో ఇప్పటికే క్రిష్ణగాడు అంటే ఒక రేంజ్ అనే చిన్న సినిమా రిలీజ్ అయ్యింది. అలాగే కేస్ 30, సురాపానం అనే రెండు సినిమాలు నేటి నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నాయి. దూరంగా అనే వెబ్ సిరీస్ జీ5లో అక్టోబర్ 24 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. డిస్నీ హాట్ స్టార్ లో నిత్యా మీనన్ మలయాళీ వెబ్ సిరీస్ మాస్టర్ పీస్ రిలీజ్ అయ్యింది. తెలుగులో కూడా ఇది అందుబాటులో ఉంది.

## నయన్ తర్వాత మళ్లీ త్రిషకే అంత పెద్ద ప్యాకేజీ?



దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయికగా నయనతార పేరు వినిపిస్తోంది. అయితే ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయిలో పారితోషికం అందుకుంటున్న మరో దక్షిణాది నాయిక ఉందనేది మీకు తెలుసా? ఈ ప్రశ్నకు సమాధానం ఇప్పుడు స్పష్టంగా ఉంది. నయనతార 'జవాన్' లాంటి పాన్ ఇండియా హిట్ చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ విజయంతో సంబంధం లేకుండానే ఒక్కో సినిమాకి సుమారు 10కోట్ల రేంజులో పారితోషికం అందుకుంటున్న కథానాయికగా వెలిగిపోతోంది. ఇప్పుడు కమల్ హాసన్ కథానాయకుడిగా మణిరత్నం తెరకెక్కించనున్న భారీ చిత్రంలో నటించేందుకు నయనతారకు 12 కోట్లు ఆఫర్ చేసారని సమాచారం. నిజానికి ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటించాల్సి ఉన్నా కానీ, ఇప్పుడు మేకర్స్ చూపు నయన్ పై పడిందట. ఆసక్తికరంగా ఈ చిత్రంలో నయనతార నటించినా లేదా త్రిష నటించినా కానీ 12 కోట్ల పారితోషికాన్ని ఫిక్స్ డ్ గా ఉంచారని సమాచారం. ఒకవేళ నయన్ నటించకపోయినా త్రిషకు 12 కోట్లు అందజేస్తారు. నిజంగా ఇది సర్ ప్రైజ్ థింగ్. నయనతారకు ధీటుగా సత్తా ఉన్న కథానాయికగా త్రిషకు గుర్తింపు ఉంది. సౌత్ లో అద్భుతమైన అభినయంతో హృదయాల్ని కొల్లగొట్టిన నటిగా త్రిషకు యూత్ లో భారీ ఫాలోయింగ్ ఉంది. కానీ ఇప్పుడు జవాన్ తర్వాత నయనతారకు పాన్ ఇండియాలో క్రేజ్ పెరిగింది. ఆ రకంగా చూస్తే నయన్ కి 12 కోట్లు అంతకుమించి పారితోషికం ఇచ్చినా అది చెల్లుబాటు అవుతుంది. అయితే త్రిష ఇప్పటివరకూ దక్షిణాదిన సూపర్ స్టార్. కానీ ఉత్తరాది ఆడియెన్ లో అంతగా పరిచయం లేదు. అప్పట్లో హిందీ చిత్రాల్లో ప్రయత్నించినా కానీ తన ప్లాన్ ఫలించలేదు. కారణం ఏదైనా కానీ ఇప్పుడు నయనతారను కెహెచ్ 234 లో నటింపజేసేందుకు మణిరత్నం యోచిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. KH 234 త్వరలో ప్రారంభం కానుంది. కమల్ హాసన్ తో అవకాశం దక్కించుకుంటే నయన్ కి ఇదే తొలి ఆఫర్ అవుతుంది. ఆసక్తికరంగా నయనతార తర్వాత అంత పెద్ద మొత్తంలో పారితోషికం అందుకునే అవకాశం దక్కించుకున్న నటిగా ఇప్పుడు త్రిష పేరు కూడా ట్రెండింగ్ లోకి వచ్చింది. నయనతార ఇమేజ్ తో పోల్చి చూస్తే, త్రిష రేంజ్ ఏమాత్రం తక్కువ కాదు. టాలీవుడ్ కోలీవుడ్ లో అగ్ర కథానాయికగా ఏలిన మేటి నటి. అందుకే ఇప్పుడు త్రిష గురించి మరోసారి ఆసక్తికర చర్చ సాగుతోంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989